Reg. No. 1118. విడిపత్రిక అణ్ణార.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL. 30. ANDHRA PATRIKA, MADRAS. FRIDAY, 21-1-1944 No. 246

'జూదం ద్వారా ఆదాయం పెంపు'

ఇండియా మంత్రికి సమ్మతమేనా?

కామన్సు సభలో ప్రశ్నలు

లండను, జనవరి 20 —

"ఇండియాలో జూదంవంటి పద్ధతిద్వారా ప్రభుత్వాదాయాన్ని పెంపుచేస్తూ వుండే సంగతి ఎమెరీకి తెలియదా? తెలిస్తే, ఈ దేశంలో మనం చేయని పని ఇండియాలో మాత్రం అనుచితం కాదా?" అని కామన్సుసభలో నేడు సోరెన్సెన్ ఇండియామంత్రిని ప్రశ్నించెను.

అధిక సలామణిని అరికట్టడానికి, పేద వారికి దైనందిన అవసరములైన వస్తువులలో వ్యాపారం ఒక పెద్ద జూదంవలె జరిగి పోయేపద్ధతిని నివారించడానికి, ఇండియాలో వీలైనంతవైకం ప్రజలవద్దనుండి ఋణముగా తీసివేయడం అవసరమైందని ఎమెరీ సమాధాన మిచ్చెను.

సోరెన్సెన్ · "అయితే ఈ జూదం పద్ధతి ఎమెరీకి అంగీకారమేనని భావింపవచ్చునా?"

ఎమెరీ · "ప్రస్తుతం ప్రైజ్ బాండ్లు ఇస్తూవుండే పద్ధతి నాకు సమ్మతమే."

ప్రభుత్వం ఇండియాలో లాటరీ నడిపిస్తున్నదటనే? అని సోరెన్సెన్ అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఇండియామంత్రి ఈ విధంగా ప్రత్యుత్తరమిచ్చెను అది మామూలులాటరీ కాదు. ఇండియాగవర్నమెంట్ ప్రైజ్ బాండ్లు యిస్తుంది. ప్రైజ్ బాండ్ ఇవ్వడమంటే, సాధారణంగా అప్పు తీసుకున్నట్లే. అయితేనేమి తర్వాత పూర్తిగా ఋణం తీర్చివేయబడుతుంది. ఈ లోగా 5 మాసముల కొక పర్యాయం మొత్తం ఋణంలో నూటికి రెండువంతులు లాటరీ వేసి, పంచిపెట్టడం జరుగుతుంది. ఈ పద్ధతిప్రకారం దేశంలో ఎంతసొమ్ము పోగైతే అంతసొమ్ము ప్రభుత్వం తీసివేస్తుంది. దాని కొక హద్దును నిర్ణయించలేదు.

లాటరీటిక్కెట్లను కొనడానికి బ్రిటిషు సైనికులను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా చర్యగైకొన్న విషయం తనకు తెలియదని ఇండియామంత్రి చెప్పెను.

బెంగాల్ కిక పరవాలేదట

గ్రహాంవైట్ ప్రశ్నకు ప్రత్యుత్తరంగా, "వర్షాకాలపు వరిపంట బాగా పండినందువల్ల ఇతరత్రా ధాన్యనిలవారణ చర్యలవల్ల ప్రస్తుతం బెంగాల్‌లో ఆహారం కొరత లేదు." అని ఇండియామంత్రి ప్రకటించెను. ప్రజలలో చిత్తస్థయిర్యం భగ్నమైనందు చేత సప్లయిలను సంపాదించడం, వాటిని నలుగురికి అందజేయడం కష్టంగానే వుంటున్నదని ఆయన అంగీకరించాడు. కొచ్చిన్, తిరువాన్కూరులలో పరిస్థితి పూర్తిగా ఇంకా సంతృప్తికరంగా లేకున్నప్పటికీ దక్షిణ హిందూదేశం మొత్తంలో మెరుగైన పరిస్థితులు చాలవరకు అదృశ్యమైనట్లే ఎంచవచ్చునట. అధికాహారోత్పత్తి ఉద్యమం ఆహారధాన్యాల సేకరింపు ప్రయత్నం, నగరకంట్రోల్ పట్నవాసాలలో రేషనింగ్ ఎనుమతుల నిషేధంద్వారా ఉత్తరోత్తర పరిస్థితి అభివృద్ధి కాగలమార్గాలు అన్వేషింపబడుతున్నవని ఎమెరీ ప్రకటించెను.

పెథిక్‌లారెన్స్ ప్రశ్నకు సమాధానంగా "గ్రామస్థుల లో అంతటా రేషనింగ్ లేదుగాని, కొన్ని గ్రామాలకు ఇంతింత సప్లయి అని కొన్ని చోవులలో నిర్ణయములు జరిగినవి. అంతే మటుకే అక్కడ రేషనింగ్ అమలుజరిగింది" అని ఇండియామంత్రి చెప్పెను.

ఇండియాకు బ్రిటన్‌నుంచి వెళ్లే ధన సహాయం ఆహారం రవాణాకు ఏవిధంగానూ తోడ్పడలేదు గాని, అనాథల సంరక్షణార్థం వినియోగం కావచ్చునని ఎమెరీ ప్రకటించెను.

క్విసైను ధరలు

క్విసైన్ సప్లయి విషయమై ఇండియా మంత్రి ఈవిధంగా చెప్పెను. "క్విసైన్ ఎప్పుడూ బెంగాల్ ప్రభుత్వానికి చాలా

2 వ పేజీ చూడుడు.

సంస్థానాధిపతులతో క్రిప్సు చెప్పినదేమి?

సర్ క్రెయికు ప్రచారము: సి. ఆర్. నిరసన

యునైటెడ్ ప్రెస్ ద్వారా శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

భారత ప్రజల ప్రతినిధులకు బాధ్యత సంక్రమింపజేయు సూచన భారత సంస్థానాధిపతులకు అసంతృప్తి కలిగించెనని యిటీవల లండనులో సర్ హెన్రీ క్రెయిక్ చెప్పినట్లు ప్రకటింపబడెను. ఇట్టి ప్రచారము ఆశ్చర్యమును కలిగించుటలేదు. మాజీ పంజాబుమంత్రి తరగతికి చెందినవారు మరియొకవిధమున చెప్పగలుగుదురు? అదృష్టవశమున వారిప్పుడు ఇన్సిందును పరిపాలించుట లేదు.

సర్ స్టాఫర్డు భారతదేశములో నుండగా ఆయన సూచనలనంగీకరింపవలసినవని మీరదృష్టికల ముగ్గురు సంస్థానమంత్రులు గాంధి మహాత్ముని సలహా కోసంగిరి. సంస్థానాధిపతులు సర్ స్టాఫర్డుతో దీర్ఘముగా చర్చించిన విషయము అందరికి తెలిసియేయున్నది. స్థితిగతులను స్పష్టముగాను, అధికారరిత్యాను సర్ స్టాఫర్డుగారు వివరించిచెప్పిరి. సంస్థానాధిపతుల తోడ్పాటు పొందుటకుగాను వారి భయములను తొలగింప ఆయన సర్వశక్తుల ప్రయత్నించెను. తత్ వ్యతిరిక్తముగా సర్ హెన్రీక్రెయికు చెప్పిన మాటలు ఢిల్లీలో జరిగినదానికి అనుగుణముగా లేదు.

బ్రిటిషు ప్రభుత్వ సూచనల ననుసరించి, భారత యూనియనులో చేరకుండుటకు నిశ్చయించిన సంస్థానములు ప్రస్తుత రాజ్యాంగ ప్రతిపత్తి కలిగియుండుననియు, ప్రజాప్రతినిధి పరిషత్తు తయారుచేసిన రాజ్యాంగవిధానము సంతృప్తికరముగా నున్నచో సంస్థానములు తరువాత దానిలో చేరవచ్చుననియు సర్ స్టాఫర్డుక్రిప్సు స్పష్టముగా చెప్పెను.

దేశరక్షణము

దేశరక్షణ బాధ్యతను బ్రిటిషుప్రభుత్వమువారు భారతయూనియను పరము చేయగోరుచుండిరాయని సంస్థానాధిపతులడిగిరి. ఇందుకు ప్రత్యుత్తరముగా యూనియనులో చేరని సంస్థానములకును రాజుగారికిని ముందుండగల సంబంధము లిప్పటిపలెనే యున్నను ఉత్తరోత్తర దేశరక్షణ బాధ్యతను భారత యూనియను పరము గావించుటయే తమ సంకల్పమని సర్ స్టాఫర్డు క్రిప్సుగారు చెప్పిరి. సంస్థానాధిపతులతోనాగక బ్రిటిషు సైనికులను ఉపసంహరించుకొనెదరా? ఉపసంహరించుకొనునో జరుగవలసినదేమి? అని యడిగిరి. ఇందుకు సర్ స్టాఫర్డు క్రిప్సుగారిట్లు చెప్పిరి.—"రాజుగారి (క్రౌను) బాధ్యతలను నిర్వర్తించుటకు కొంతమంది సైనికులు నుంచు టవసరమైనను, యూనియనునుండ యిట్టి సైనికులు వెళ్లు టవసరమైనను, రాజుగారికిని యూనియనుకును జరుగనున్న సంధిలో తగినయేర్పాట్లు చేయ సంకల్పించుచున్నాము. తమ్మురక్షించు బాధ్యతను భారతయూనియనుకు మార్చవలెనని సంస్థానాధిపతులు కోరిన తప్ప, సంస్థానరక్షణ సమస్య రాజుగారికిని సంస్థానములకును సంబంధించినదిగా నుండును. నూతన రాజ్యాంగ విధానము అమలులోనికి వచ్చినతరువాతగూడ యిట్టి బాధ్యతలను నిర్వర్తించుట రాజుగారి (క్రౌను)ఉద్దేశ్యమై యున్నది.

ఈ సైనికుల నెక్కడ నుంచెదరు? అని సంస్థానాధిపతు లడుగగా, యూనియను అంగీకారములేనిది సైనికులను యూనియనులో నుంచ వీలుకాకపోయినను, నూతన రాజ్యాంగ విధానము

4 వ పేజీ చూడుడు

లెనిన్‌గ్రాడ్ రంగంలో సోవియట్ విజయం

నొవొగొరోడ్ రష్యను బలముల వశమైనది

మాస్కో, జనవరి 20:—

లెనిన్‌గ్రాడ్ రంగంలో నొవొగొరోడ్ సోవియట్ బలముల వశమైనది. ఆ నగరమును జర్మనులు విడిచివేసినట్లు, జర్మను వార్తాసంస్థ ప్రకటించింది.

నొవొగొరోడ్ నగరాన్ని స్వాధీనంజేసుకున్న రష్యన్ సైనికబృందము లికమీద ఆ నగర నామధేయంతో పేర్కొనబడునని మార్షల్ స్టాలిన్ ప్రకటించెను.

నొవొగొరోడ్ చాల ముఖ్యమైన పారిశ్రామిక కేంద్రం, జర్మనులకు రక్షణ స్థావరంగా వుండెను. అయితు ప్రధానమైన రైలు మార్గములు వచ్చి ఇక్కడ కలుస్తవి. వోల్కోవ్ నదితీరంలో, లెనిన్‌గ్రాడ్‌కు ఆగ్నేయాన 100 మైళ్లలో, ఇల్మెన్ సరస్సుకు ఉత్తరాన దీని వునికి.

రష్యనుల సంకల్పం ఈడేరింది

లెనిన్‌గ్రాడ్ రంగంలో దెబ్బతీసిన రష్యన్ బలముల సంకల్పం ఈడేరిందనే చెప్పవచ్చునని రాయిటర్ ప్రత్యేక విలేకరి మాస్కోనుండి వ్రాస్తున్నాడు. లెనిన్‌గ్రాడ్ కిక శాశ్వతవిముక్తి త్వరలో చేకూరదని జర్మనులు ఫిన్లాండువారు దానిమీద గుండ్ల వర్షమిక కురిపించలేరని 'రెడ్ స్టిట్టా' పత్రికలో వ్యాఖ్యానించారు.

జర్మనులు లొంగిపోతున్నారు

ఓరోనీన్బాముకు నైరృతిన దక్షిణాన జర్మనులని రోధం పడలింది. జర్మను లసేనికులు లొంగిపోతున్నారు.

క్రాస్నోయేసెలోకు నైరృతిదిక్కుగా వడివడిగా ముందుకు వెళ్లిన సోవియట్ సైనికబృందములు ఓరోనీన్బాముకు దక్షిణంగా పురోగమించిన బృందములతో వచ్చి కలుసుకున్నవి. అందుచేత స్ట్రెల్నా ప్రాంతంలోని జర్మను బలములు చిక్కుపడినవి. రష్యనుబలములు శత్రుదళములను చక్రబంధంచేసినవి.

రోవ్నో ముట్టడి?

రెండు వైపులనుంచి అతివేగంతో రష్యనుసేనలు పోలండులో రోవ్నోనగరం మీదకు సాగివస్తున్నవి.

వోల్కోవ్ (లెనిన్‌గ్రాడు) రంగంలో 15,000 మంది జర్మనులు మరణించిరనీ, మూడు వేల మంది గాయపడిరని తెలియవచ్చింది.

ఇస్తాన్బుల్, జనవరి 20.—

టర్కీ ప్రయాణికుల నావ "ట్రా" అను నది (1414 టన్నులు) గ్యాలిపోలి నుండి తిరిగి వచ్చుచుండగా బాల్కోరా సముద్రంలో ముంచబడెను.

యుద్ధానంతర భారతపారిశ్రామిక పునర్నిర్మాణం

ఇండియా మంత్రితో బీర్లాసోదరుల సంభాషణ

లండను, జనవరి 20.—

యుద్ధానంతర భారత పారిశ్రామిక పునర్నిర్మాణము విషయమై ఎమెరీగారికిని బీర్లా సోదరులకును జరిగిన సంభాషణను నేటి న్యూస్ క్రానికిల్ పత్రిక ప్రచురించుచున్నది. సంభాషణలో బీర్లాగారు ఇండియామంత్రితో ఈ క్రింది విధముగా చెప్పిరి:—

లభ్యమగుచో మేము బ్రిటిషువారిసహాయమును, పెట్టుబడిధనమును సంతోషపూర్వకముగా స్వీకరించెదము. లభ్యము కానిచో యితరత్ర మేము దానిని సంపాదింపగలము. బ్రిటను సహాయము చేసినను, సహాయము చేయకపోయినను భారతదేశము పారిశ్రామికముగా అభివృద్ధి కావలసియున్నది. భారతదేశము పారిశ్రామికముగా అభివృద్ధియైనప్పుడే బ్రిటను అభివృద్ధికి బ్రిటిషువారు తయారుచేయుచున్న ప్లానులు జయప్రదము కాగలవు. బ్రిటను భారతదేశమునకు బాకీపడిన 'స్టర్లింగ్ ఋణమును' నిరాకరించుటకు లేదా యితర విధముల రద్దుచేయుటకు ప్లానులు తయారు చేయబడుచుండుటచే స్టర్లింగ్ నిలువలను భారత పారిశ్రామికాభివృద్ధికై యుపయోగించుకొన వీలగునని భారత పారిశ్రామికులు పెట్టుకొనియున్న కలలు కేవలము అడియాసలు కావచ్చును. యుద్ధానంతరము బ్రిటను భారతదేశమునకు పంపు సరుకులకు ప్రతిఫలముగా ఈ స్టర్లింగ్ నిలువలను ఉపయోగించెదరనుట నిశ్చయము. ఇందువల్ల భారతదేశము ఆర్థికముగా అస్వతంత్రస్థితియందుండకతప్పదు.

చర్చకు అనువు

ఈ ప్రణాళికను ప్రచురించుటంలో చర్చకు అవకాశ మివ్వటం తమ వుద్దేశ్యమని సర్ పురుషోత్తందాస్ ఠాకూర్దాస్, జె. ఆర్. డి. తాతాగారలు ఇవాళ మధ్యాహ్నం పత్రికా ప్రతినిధులకు తమ ప్రణాళికనుగూర్చి వివరిస్తూ చెప్పారు.

ఇదే అమలుపరచాలని ప్రణాళిక కర్తలు ముడివేసుకోలేదు. ఇంకా ఇంతకన్నా మంచి ప్రణాళికేమైనావస్తే భేషుగ్గా అమలుపరచటానికి సిద్ధంగా వున్నారు. '8 నెలలుగా ఈ ప్రణాళికకోసం వారు కృషిచేశారు. దేశంలో పరిస్థితులు బాగుపడలేవు. జాతీయ ప్రభుత్వమే అధికారంలో వుంటుందనే సంకల్పంతోనే వారీప్రణాళికను సృష్టించారు.

సర్ విశ్వేశ్వరయ్య అభిప్రాయం

బొంబాయి, జనవరి 20:—

'అది మంచి ప్రయత్నం. ఆ స్కీము మొత్తంమీద సౌష్టవంగానే వుంది' అని భారత ఆర్థికాభివృద్ధికి పురుషోత్తందాస్ - తాతా ప్లానును గూర్చి సర్ యం. విశ్వేశ్వరయ్యగారు చెప్పారు. ఇల్లాంటిప్రణాళిక నొకదానిని ముందుకు దెచ్చి కార్యకర్తలు దేశానికి మేలుచేశారు. పెద్ద పెట్టుబడులలో అనుభవంకొద్దీ పనిచేస్తున్న వీరు ప్రజల ఆలోచనకొరకు ఇల్లాంటి సూచనలు చెయ్యటం అవసరం. ముఖ్యంగా ఇల్లాంటియత్నాలు ఆ యా ప్రజాస్వామ్యాలపుండే అధికారం పైన ఆధారపడివుంటయి. జాతీయప్రభుత్వం లేంచే యెట్లాంటి అభివృద్ధి జరగదు. పునర్నిర్మాణానికి ప్రస్తుతప్రభుత్వం సాగించేదంతా తప్పనలతడకగావుంది. ఒక్క రోడ్లపైనే 400 కోట్లు వచ్చించాలనికి పునరుద్ధరణం ఆ స్టేటు మంచిది కాదు. ఇదెగనుక పరిశ్రమలపైన వచ్చిస్తే భారతదేశానికి 400 కోట్లు వచ్చి పడ్డట్టే. రోడ్లమూలాన వచ్చేది శూన్యం. అమెరికాలో గూడా 20 యేండ్లు క్రితం వరకు ట్రాంకురోడ్లు తప్ప మిగతా రోడ్లన్నీ అధ్వానంగానే వుండినవి. ఉత్పత్తిని పెంచటానికి ముందు ప్రయత్నించాలి. అందువల్ల ఇలా ప్రణాళికను తెచ్చిన కార్యకర్తలకు ప్రభుత్వం చాలా ఆర్థికసహాయం చెయ్యాలి.

ఆగస్టు తీర్మాన ఉపసంహరణ

ఎమెరీ సూచన

ఆగస్టు తీర్మానమును ఉపసంహరించుకొనియు, యుద్ధప్రయత్నమునకు అడ్డురామని వాగ్దానముగావించియు గాంధిగారును, ఇతర కాంగ్రెస్ నాయకులును చెరసాలల నుండి వెలుపలికి రావచ్చునని ఎమెరీ సూచించినట్లు నేడు న్యూస్ క్రానికిల్ ప్రకటించుచున్నది. ఎమెరీగారు బాలత్వముచే గావించిన ఈ సూచనను భారతదేశము యెడల సానుభూతి కలరాజకీయ వర్గములవారు పరిహసించుచున్నారు. ఆగస్టు తీర్మానమును ఉపసంహరించుకొన వలసినచో యెప్పుడో గాంధిగారట్లు చేసియుండెడివాడని వారనుచున్నారు. ఆగస్టు తీర్మానమును ఉపసంహరించుకొనవలెనని కోరుట నిష్ప్రయోజనమగుటచే బానెలుప్రభువు మరతులేమియు లేకుండ కాంగ్రెస్ నాయకులను విడుదల చేయవలెనని వారనుచున్నారు.

భారతదేశములో రాజీ ఆత్యవసరము

నేడు మాంచెస్టరు గార్డియను పత్రిక దీర్ఘమగు సంపాదకీయ వ్యాసము వ్రాయుచు భారతదేశములో రాజకీయపరిష్కారము అత్యవసరమని చెప్పుచున్నది. 'స్వతంత్రులతోను, సమానులతోను కూడిన మన రాజ్యముల కూటమిలో భారతదేశమును స్వతంత్ర భాగస్వామిగా నుంచుట మన లక్ష్యముగా నుండవలెను.' అని పత్రిక వ్రాయుచున్నది. ఆగస్టు తీర్మానమును ఉపసంహరించుకొన్నగాని గాంధిని విడుదలచేయగూడదని పత్రిక తలచుచున్నది. ఇదివర కెన్నడును పత్రికయిట్లు వ్రాసియుండలేదు.

ఆహారం వ్యర్థం చేయకుడు

శ్రీ వాత్స్యవాగారి విన్నపం

న్యూఢిల్లీ, జనవరి 20.—

ఆహార పదార్థములు దుర్వ్యయ మొనర్చరాదనే ఆవశ్యకతను నొక్కి చెలుపుటకు గౌ॥ సర్. జే. పి శ్రీ వాత్స్యవాగారు నేడు యీ క్రిందివిన్నపం గావించియున్నారు. ఇటీవలి నెలలలో దేశమందు ఆహారపదార్థములు కొరతపడినసంగతి కలిగినప్పటికి నేను జ్ఞప్తి పరుచవలసిన అగత్యం యుండదని నేను అనుకొంటాను. క్షామబాధ కొంతవరకు యిప్పుడు తగ్గినప్పటికి పూర్తిగా శాంతిలగలేదు. అదిగాక యుద్ధానంతరం యితర దేశాలలోవలె ఇండియాలో కూడా పదార్థముల క్షామం కలగవచ్చును. దేశానికి అట్టి కష్టము రాకుండునట్లు ముందు జాగ్రత్తతో మనము వస్తుసామగ్రిని ఆదా చేసియుంచుట నివేక మగును. గనుక ప్రజలు అనవసరముగా ఆహారపదార్థములను దుర్వ్యయమొనర్చరాదనియు విందులు యిత్యాదులు జరుపుట మానవలెననియు కోరుతున్నాను. అలా చేస్తేనే దేశానికి మేలుకలుగును.

వేవెలు ప్రభువు

మితవాద నాయకుని సంప్రదింపు

లక్నో, జనవరి 20 —

భారతి మితవాద సభ్యుడు సర్ మహారాజ్ సింగు గారి వాళ మధ్యాహ్నం వేవెలు ప్రభువును దర్శించి 20 నిముషాలు మాట్లాడాడు.

రామేశ్వరదయాళ్ సేఠు, జహాంగీరుబాక్‌రాజు, ప్రొఫెసర్ అహ్మద్ షా గార్లకు జైప్రాయి దర్శన మిచ్చాడు.

బెజవాడలో ముద్రలేని బట్టలు

బెజవాడ, జనవరి 21:—

ఇంతవరకు బెజవాడలో 8½ లక్షల గజాల గుడ్డలకు బ్లాక్ మార్కెట్ కంట్రోలు తహసీల్దారు సీళ్లు వేశారు.

రోంచేరేసరికి రాజీనామా?

తనకన్న సమర్థులు దొరికితే సిద్ధమేనని బొడాగ్లియో సమాధానం

ముందు జర్మనులను తరిమెయ్యాలి తర్వాతే ఏమైనా—

నేపిల్స్, జనవరి 20:—

"జర్మన్లను ఇటలీనుండి తరిమెయ్యడమూ, శాయశక్తులా మిత్రపక్షంవలికి తోడ్పడటమూ ఇదే నా పద్ధతి. మిగతా గృహసమస్యలేవైనా వీటి తరువాతనే" అని మార్షల్ బొడాగ్లియో రాయిటర్సు విలేఖరికి దర్శన మిస్తూ చెప్పారు.

విలేఖరి అడిగిన వివిధప్రశ్నల కాకటాక్ తిని బొడాగ్లియో ఈక్రింది విధంగా సమాధానం చెప్పాడు.

బొడాగ్లియో కార్యక్రమం

జర్మన్లను తరిమేశాక జనరల్ ఎలెక్సను సాగించి జనేంగితాన్ని తెలుసుకోవాలి. ఆప్రకారంగానాజు తన మంత్రివర్గాన్నెన్నుకోవచ్చు. ఇప్పుడు మిత్రమండలికి సహాయం మాట తప్పితే ఇంకోమాట నాచేవిని పడరాదు.

బొడాగ్లియో రాజీనామా ప్రశ్న

రోము చేరేప్పటికి ఆయన రాజీనామా ఇవ్వాలని ఏమన్నా భరారువుందా అని అడిగ్గా బొడాగ్లియో ఇల్లా చెప్పాడు:—గోంచేరేసరికి పార్టీవాళ్లకు లసేన్సా రెవరన్నా కనిపిస్తే నేను వారిని కలుసుకొని సంప్రదిస్తాను. ఆ సంప్రదింపుల ఫలితం ఎల్లా వుంటుందో నేనిప్పుడేం చెప్పగలను? అయితే నేనొక్క ఘటభండితంగా దెబుతున్నాను. దేశశ్రేయమే నాకండ్ల యెదుట కనిపిస్తూవుంటుంది. గానీ నాకునతకోసంగాని స్వార్థంకోసంగాని ప్రాకులాడను. నాకంటె సమర్థుడైన పాలకుడెప్పుడు అధికారాన్ని స్వీకరించటానికి వస్తే భేషుగా అప్పుడే నేను చెనక తగ్గటానికి చెనుదీయను.

జనవరి 28 వ తేదీన నాపాలనక్రిందనున్న ప్రాంతంలో జరగనున్న రాజకీయ పార్టీల కాంగ్రెసు సమావేశానికి నే వెళ్లి నిరోధాలు కలిపించలేదు. ప్రతి పార్టీవాళ్లూ కూడా వారివారి అభిప్రాయాలు వెల్లడించుకోవడానికి హక్కుగలిగి వున్నారని నా నమ్మకం.

నాజీ కౌన్వాయివై బ్రిటిషు ఫిరంగుల కాల్పు

ఒక పెద్ద శత్రునావ మునిగెను

లండను, జనవరి 20.—

దక్షిణ ఇంగ్లాండు కోస్తానుండి బ్రిటిషు వారుఫిరంగులు దోవరు జలసంధిమీదుగా యీవాళ ఉదయం మూడుగంటలనేపు శత్రు కౌన్వాయిమీద బాదాపు 80 రౌండ్ల గుండ్లను ప్రేల్చెను. దాంలోను ప్రాంతంనుండి జర్మను ఫిరంగులుకూడా ప్రేలెను. ఈ కౌన్వాయి ఉత్తరసముద్రమును చేరుకొనే ఉద్దేశ్యంతో బాలోను లేదా కలేనుండి వెడలి యుండవచ్చునని అభిప్రాయముగా నున్నది.

జనవరి 19/20 రాత్రి బ్రిటిషు కోస్తా ఫిరంగులు కేప్‌గ్రేజ్‌నెజ్ వద్ద ఒక పెద్ద నావమీద గుండ్లుప్రేల్చెనని, ఆ నావ మునిగిందని అధికారప్రకటన తెలుపుచున్నది. జర్మనులు ఇంగ్లాండు ఆగ్నేయభాగంమీద తమ ఫిరంగులను కాల్చిరి.

కియానో దుర్గతి

కియానోను, జీలోనోను, ఇతర ఇటాలియన్లను కాల్చటంకంటె ఘోరకృత్య మింకోటి వుండబోదు. హంగేరి, బల్గేరియా, రుమేనియాలలోని హిట్లరు హంగుచార్లకిది యొక చెదరింపు. ఫాసిస్టు రిపబ్లికన్ ప్రభుత్వం జర్మన్లు కూర్చోమంటే కూర్చోవాలి. నుంచోమంటే నుంచోవాలి.

జర్మను ఓటములను కనిపెడుతున్నాం. త్వరలోనే వారి బల ముడిగినట్లగలదనీ, పట్టుమన్నుంచీ, దక్షిణాన్నుంచీ కూడా రిమ్మతిరిగే దెబ్బలు జర్మన్లపై పడనున్నవనీ ఆశిస్తున్నాను.

మునిసిపల్ కౌన్సిలు సమావేశంలో ముష్టియుద్ధప్రదర్శన?

రాజమహేంద్రవరం పురపాలకసంఘం కథ

పోలీసువారు వచ్చి శాంతిని నెలకొల్పవలసిన పరిస్థితి

రాజమహేంద్రవరం, జనవరి 20.

వార్షిక బడ్జెటు అంచనాలను ఆమోదించడానికని నిన్న సాయంత్రం మ్యూజియం హాలులో రాజమహేంద్రవరం పురపాలక సంఘసమావేశం చైర్మెన్ చుక్కా అప్పలస్వామిరెడ్డిగారి అధ్యక్షతను ప్రారంభమైంది.

బడ్జెటుపై చర్చ ప్రారంభం అవుతూవుండగానే ఒక సభ్యుడు లేచి ఆ ఖర్చులు సభాభిప్రాయమును కనుగొనకయే, సభ్యుల వోటును తీసుకొనకపూర్వమే మినిట్సు బుక్కులో వ్రాయడం కూడదని అభ్యంతర పెట్టినాడట. అందుపై అభ్యంతరకులకును ఆ సభ్యునకూ కొంత ఘర్షణ జరిగిందనీ పరిస్థితులు ప్రతిమించి రాగా సభ్యుడు కొట్లాటల వరకూ దిగినవనీ కొందరు అభ్యంతరం పెట్టిన సభ్యుని అవమానపరిచినారనీ తెలుస్తోంది. దాదాపు అరగంటసేపు ఈ అల్లరి రేగగా, స్థానికపోలీసు అధికారులు కొంత సిబ్బందితోవచ్చి సభలో శాంతిని నెలకొల్పిరనీ తెలియుచున్నది.

ఈ అల్లరి గందరగోళంలో ఒకప్రేక్షకునకు కూడా దెబ్బలు తగిలినట్లూ ఆప్రేక్షకు డిదివరకు మునిసిపల్ సంఘసభ్యులుగా నుండెనని తెలుస్తోంది.

శాంతి ఏర్పడిన తరువాత ఈ సంఘటనకు బాధ్యులైనవారి ప్రవర్తనను నిరసించుచూ కొందరు మాట్లాడిరి.

సాయంకాలం 6 గంటలకు అపేక్షించి విసుటకు మునిసిపల్ కౌన్సిల్ సభ సమావేశపర్చబడినది. కాని సగము నిలుపదలచేయవలసిందిగా సభ్యులు తీర్మానాన్ని ప్రతిపాదించినందున సమావేశము నిలుపదల చేయబడింది.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు



రిజిస్టర్డు

నెం. 61228 రు

నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-4-0 జేదరిసైజు కమలం 1-కి రు. 1-0-0

కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు పేదరిసైజు

కమలం 1-కి రు. 1-2 కమలం 1-కి అణా 14

రాళ్లుపెట్టిన వగలు ఆర్డర్లు బట్టి చేసి ఇవ్వబడును. ఐయ్యటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసింహులు నాయుడు, పరాఫు వ్యాపారం, పెద్దబజారు నీధి, తిరుచినాపల్లి.

తెనాలిలో స్త్రీహత్య

కత్తిపీటతో తలపై దెబ్బలు

తెనాలి, జనవరి 20

నిన్న వుదయం పాచిపనిచేసుకోడానికి వీధివాకిట్లోకి వచ్చిన రూపమ్మ అనే ఒక రెడ్డియువతిని ఖూనీచేయడానికి ప్రయత్నం జరిగింది కత్తిపీటతో ఆమెతలపై ప్రబలమగుగాయము లనుకట్లు కొట్టి ఆమెమీదలో మన్ను బంగారు గొలుసును యెవరో అపహరించినారు. దెబ్బలు తగిలిన తరువాత 4 గంటామె తెనాలి ఆసుపత్రిలో మరణించినది. ఈసందర్భమున తెనాలి పోలీసువారు దేవినేని పున్నయ్య అనువతనిని అరెస్టుచేసిరి.

వివరములు

బొల్లిపర వాస్తవ్యులైన పొన్నల నరసింహంగారిభార్య ఈ రూపమ్మ గత పిత్సరొందుటచే తెనాలి వచ్చియుండెను. కొంతకాలముగ ఫిరుధయులును నిదురపోయేముందుగ ఇంటియందు కాపురము చేయుచుండిరి. నిన్నటి వుదయము మామూలు ప్రకారము రూపమ్మ కసువు చిమ్ముటకు వీధివాకిటిలోనికి వచ్చియుండెను. కసువు చిమ్ముచుండగ ఎవరో కత్తిపీటతో ఆమెపై బలమగు దెబ్బకొట్టిరి. వెంటనే ఆమెను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి గొనిపోయిరి. కాని 11 గంటలకు ఆమె మరణించెను.

ఆమె ఆసుపత్రికి, నల్లమందు సేవించుటవలన కలిగిన రోగమునకు చికిత్స నిమిత్తము దేవినేని పున్నయ్య అనువతడు వచ్చెను. ఇతను రూపమ్మ నివసించుచుండిన ఇంటికి ప్రక్కనె కాపురముండెను. ఇతనిని పోలీసువారు అరెస్టుచేసిరి. ప్రస్తుతమితను ఆ ఆసుపత్రియందె చికిత్స పొందుచున్నాడు. పోలీసువారిలనిపై స్త్రీహత్య, తత్సంబంధ్యా ప్రయత్నముల నేరారోపణ గావించిరి.

రూపమ్మశవమును, పంచాయితీదారులు పరిశీలించి, "కత్తిపీటతో కొట్టబడినందున తగిలిన బలమగు గాయములవలన మరణించినది" అని తీర్పుచెప్పిరి. పరీక్షానంతరము, రూపమ్మ శవము ఆమె బంధువుల కిప్పబడెను.

రష్యనుల సంకల్పం ఈడేరింది

లెనిన్‌గ్రాడ్ రంగంలో దెబ్బతీసిన రష్యన్ బలముల సంకల్పం ఈడేరిందనే చెప్పవచ్చునని రాయిటర్ ప్రత్యేక విలేకరి మాస్కోనుండి వ్రాస్తున్నాడు. లెనిన్‌గ్రాడ్ కిక శాశ్వతవిముక్తి త్వరలో చేకూరదని జర్మనులు ఫిన్లాండువారు దానిమీద గుండ్ల వర్షమిక కురిపించలేరని 'రెడ్ స్టిట్టా' పత్రికలో వ్యాఖ్యానించారు.

జర్మనులు లొంగిపోతున్నారు

ఓరోనీన్బాముకు నైరృతిన దక్షిణాన జర్మనులని రోధం పడలింది. జర్మను లసేనికులు లొంగిపోతున్నారు.

క్రాస్నోయేసెలోకు నైరృతిదిక్కుగా వడివడిగా ముందుకు వెళ్లిన సోవియట్ సైనికబృందములు ఓరోనీన్బాముకు దక్షిణంగా పురోగమించిన బృందములతో వచ్చి కలుసుకున్నవి. అందుచేత స్ట్రెల్నా ప్రాంతంలోని జర్మను బలములు చిక్కుపడినవి. రష్యనుబలములు శత్రుదళములను చక్రబంధంచేసినవి.

రోవ్నో ముట్టడి?

రెండు వైపులనుంచి అతివేగంతో రష్యనుసేనలు పోలండులో రోవ్నోనగరం మీదకు సాగివస్తున్నవి.

వోల్కోవ్ (లెనిన్‌గ్రాడు) రంగంలో 15,000 మంది జర్మనులు మరణించిరనీ, మూడు వేల మంది గాయపడిరని తెలియవచ్చింది.

ఇస్తాన్బుల్, జనవరి 20.—

టర్కీ ప్రయాణికుల నావ "ట్రా" అను నది (1414 టన్నులు) గ్యాలిపోలి నుండి తిరిగి వచ్చుచుండగా బాల్కోరా సముద్రంలో ముంచబడెను.

ప్రకటన

మద్రాసు, కాంగ్రెస్ శాసనసభ్యులు

యిష్టాగోష్ఠిసభ జనవరి 24 తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు పిఠాంట్రోడ్డు, న్యూ గ్లోబ్ థియేటరువద్ద నున్న మహాజనసభ హాలులో జరుగును. శాసనసభ్యులందరు విచ్చేయగోరుచున్నాను.

పామి వెంకటాచలంచెట్టి

కావలెను

అనంతపురము జిల్లా ధర్మవరము

పంచాయతీ కోర్టు వాటరు పంపింగు స్టేషను డ్రైవ్రకరువనికి గాను 31-1-44 లోపల దరఖాస్తులను యీ గ్రామ సంతకము చేసిన వారికి పంపుకోవలెను. 21-9-32 తేదీ 3750 L. & M. టి. జి. కెంబరులోని అర్హతకలిగియుండవలెను. తేదీము 25-1-44.

ఖాలీ అందాజు నాలుగు నెలలు మాత్రమే

ధర్మవరం 17-1-44 } డి. పి. విశ్వనాథరావు, పంచాయతీరోడు ప్రెసిడెంటు

టెండరు నోటీసు

విశాఖపట్నం మ్యునిసిపాలిటీ

1944-45

విశాఖపట్నం మ్యునిసిపాలిటీ ఉపయోగం నిమిత్తం 1944-45 సం॥రమునకు యీక్రిందవాటిని సప్లయిచేయుటకు టెండర్లు 15-2-44 తేదీని సాయంకాలం 5 గంటల పర్యంతము విశాఖపట్నం మ్యునిసిపల్ కమీషనరుగారిచే స్వీకరింపబడును. టెండరు ఫారం 1-కి పరికరులతోపాటు ఒకరూపాయి చెల్లించినమీదట దరఖాస్తుపై పొందవచ్చును.

(ఎ) నూనెలు, కిరసనాయిలు, పెట్రోలు, గ్రీసు ఆయిలు (బి) కర్ర దుంగలు అనగా కరిగడ్డి, ఊలలు, కవుడు వగైరా. (సి) ప్లేటనరీ. (డి) బ్రింటింగు (యి) ఆయుర్వేదమందులు. (ఎఫ్) బొగ్గు. (జి) లాంజర్ మరియు మోటారు స్టోర్సు. (హెచ్) దీపముల పరికరములు. (జె) ఇతరవస్తుసామగ్రులు.

పి. ఎస్. వాసుదేవన్,
కమీషనరు.

నోటీసులు

బళ్లారి మ్యునిసిపాలిటీ.

ఇందువల్ల అందరకు తెలియచేయుట

ఏమనగా 1944-45 సం॥ మునకు యీ మ్యునిసిపాలిటీ తాలూకు మునిసిపల్ సర్కిళ్లు, బంధ్లు, బస్సులస్టాండ్లు, కవెలాలు వగైరా సంబంధించిన లీజులకు కాంట్రాక్టులను 1944 సంవత్సరమున ఫిబ్రవరి నెల 16 వ తేదీ ఉదయము 9 గంటలనుండి మ్యునిసిపల్ ఆఫీసులో కమిషనర్‌గారిచే ఏలము వేయబడును. వాటిని చేయగోరు వారు కమిషనరుకు నిండు నిజాలగలు గల ప్రకటనకొరకు అర్జీపెట్టుకో వచ్చును.

బళ్లారి 31-12-43 } కమిషనర్.

మద్రాసు కార్పొరేషను, మద్రాసు.

దిగువవాటికి టెండర్లు కోరబడుచున్నవి. (1) అచ్చు. టెండరుఫారాలు వేరువేర్చుట (దీనిలో (ఎ) బంగ్లీషు, (బి) అరవము, (సి) తెలుగు, (డి) ఉరుదు భాషలయందు. ప్రతి యొంట్రికి ప్రత్యేకముగా ఒకటిలెరువాత యింకొకటిగా రెండు కాళీలులో, పరుపగా పలిపిగాని, లేక ఫాలిడ్ పేటరుగా గాని, యెలక్ట్రారల్ రోల్సు అచ్చువేసి, ఒక్కొక డివిజనుకు ప్రత్యేకముగా కుట్టియిచ్చుట గూడ చేరియుండును). (2) మద్రాసు కార్పొరేషనుకు కంట్రాక్టుపైన 1-4-44 మొదలు ఒకసంవత్సరమువరకు ప్లేటనరీసామానులు సరఫరా చేయుట.

పైన తెలిపిన 1, 2 అయిటములకు టెండర్లు మద్రాసు కార్పొరేషను కమీషనరుగారికి, రిప్పన్ బిల్డింగ్సులో 1944 ఫిబ్రవరి 9 వ తేదీ బుధవారం మ॥ 3 గంటల వరకు తీసికొనబడును.

అచ్చుకైనా సరుకులకు, గం॥ 7/- లకు తక్కువయున్న స్టేషనరీకి రు 2/- ల వంతున యున్నూ, ఒక్కొక అచ్చు టెండరుమునకు, మద్రాసు కార్పొరేషన్, సీనియర్ అసిస్టెంటు ఆఫీసరుగారిపద్దు, ఆఫీసు కాలములో ఉ॥ 11 గంటలు మొదలు మ॥ 4 గంటల మధ్య చెల్లించి, టెండరు ఫారములు తీసికొనవచ్చును.

రిప్పన్ బిల్డింగ్సు 19-1-44 } బి. పుల్లారెడ్డి, కమీషనరు

సోగనోక్వెల్
అన్ని సెగలకు
(మందుల స్టోర్సులలో)

గంటల పంచాంగం

స్వభాను సం॥ పుష్య బ॥ ద్వాదశి 1944 సం॥ జనవరి 22 శనివారం

బ॥ద్వా॥ తె 4-13 వ్యా॥ రా 11-30 వర్జ్యం సా 7-20 ల.

బ॥త్రయోదశి జనవరి 23 ఆదివారం

ఆ॥ ప్ర॥ రా 2-43 మూ॥ రా 10-41 వర్జ్యం ల 8-14 కు.

ఆంధ్రపత్రిక
స్వభాను సం॥ పుష్య బ॥ ఏకాదశి
శుక్రవారము

పునర్నిర్మాణ ప్రణాళిక

సంగ్రామము ముగియగనే దేశీయపరిశ్రమల పునర్నిర్మాణమును గురించి, ప్రపంచమునందలి ప్రతి దేశమును, విశేషమగు ఆతురతను వెల్లడించుచున్నది. యుద్ధ కార్యములయందు మునిగితేలుచున్న బ్రిటిషు అమెరికా ప్రభుత్వములు గూడ ఈ విషయమును గురించి ఎంతయో ముందుగనే విచారణల జరిపి ప్రణాళికల సిద్ధపరచుకొనియున్నవి. కెనడా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మొదలగు బ్రిటిషు అధినివేశములు ఈ విషయమున బ్రిటను అమెరికాలకే మాత్రము వెనుకబడలేదు. అట్టి స్థితిలోని దేశమునందలి పరిశ్రమల అభివృద్ధిని గురించి ఆలోచించుటకు నియమింపబడిన ప్రత్యేకసంఘము వారు ఇటీవల ఢిల్లీయందు సమావేశమైగూడ, దేశీయ పరిశ్రమల పునర్నిర్మాణమునకును, వాని అభివృద్ధికిని ఏ విధమగు ప్రణాళికను సిద్ధపరుపకయే వెడలి పోవుట శోచనీయము.

అయినను, భారత పారిశ్రామిక ప్రముఖులు కొంద రిటీవల సమావేశమై, దేశీయార్థికాభివృద్ధి కొక విధముగ స్పష్టమగు కార్యవిధానమును నిర్ణయించుట శుభావహము. వీరి సూచనల ప్రకారము మూడు పంచవార్షిక కార్యక్రమముల నేర్పరచుకొని పని చేసినచో, దేశము యొక్క ఆర్థికసంపద మూడు రెట్లు హెచ్చును. ప్రజా సామాన్యము యొక్క సగటు ఆదాయము రెండు రెట్లు పెరుగును. ప్రజలందరకు కడుపు నిండ తిండియు, చేతినిండ పనియు, లభించి ఆధునిక జీవిత సౌకర్యములతో సుఖముగ జీవింపగల్గుదురు.

ఈ ప్రణాళిక నమలు జరుపుటకు రు 10 వేల కోట్లు ఖర్చగు నని అంచనా వేసిరి. ఈ వ్యయమును గాంచి నిజముగ నెవరును భయపడ నక్కరలేదు. కేంద్ర ప్రభుత్వము వారిపుడు యుద్ధ కార్యములకుగాను రోజు 1-కి కోటి రూపాయములకు పైగా వెచ్చించుచున్నారు. యుద్ధ కార్యములకొరకింత సొమ్మును సమకూర్చగల్గుచున్న ప్రభుత్వ యంత్రము దేశమును వస్తుసంపదలతో సుభిక్ష మొనర్చి ప్రజాజీవితమును సౌఖ్యవహ మొనర్చుటకీ మొత్తముల సమకూర్చుటకు పని భయపడ నక్కరలేదు. ప్రణాళిక రచయితలు సూచించినటులనీ మొత్తము నా చాలు భాగము భారత దేశమున కిపుడున్న నిలువ మొత్తముల నుండియు వాడికాదాయముల నుండియే సమకూర్చుకొనవచ్చును. మరికొంత మొత్తమునకు బుణ మొసర్చవలసి వచ్చినను, నూతన పరిశ్రమల వలన లభించు అదనపు ఆదాయముతో అనతి కాలములోనే దానిని తీర్చివేయుట కష్టము గాదు.

కాని, దేశీయ పరిశ్రమల అభివృద్ధికి గానీ, ఆరోగ్య, విద్యాసౌకర్యాలతో ప్రజాజీవితమును సౌఖ్యప్రదముగా జీయుటకుగానీ ఇపుడున్న ప్రతిబంధకము ఆర్థికమైనది గాదు. ప్రభుత్వము తలచుకొనిన, ఆర్థికవనరుల కేమాత్రము కొరతయుండదని నేటి యుద్ధవ్యయములవల్ల ప్రతివారికీ విదితమయినది; ఇట్టి సమయమున, ప్రజాక్షేమమునే ఏకైక లక్ష్యముగా నిడుకొని అకుంఠిత దీక్షతో కృషి సల్పగల జాతీయ ప్రభుత్వం లేకపోవుట దురదృష్టము. ఇపుడున్న రాష్ట్రములలో పరిపాలనాధికారాన్ని ఏలా యిస్తున్న లధికారవర్గాలు, జాతీయాభివృద్ధి కొరకు కాంగ్రెసు మంత్రివర్గము వారిదివరకు గావించిన పనులన్నిటిని క్రమముగా రద్దు చేయుచున్నవి. ఇట్టి స్థితిలో సర్ ఎం. విశ్వేశ్వరయ్యగారు నుడివినట్లు అనతికాలములోనే జాతీయ ప్రభుత్వము నెలకొల్పబడినచో దప్ప, సంగ్రామానంతరము పారిశ్రామిక పునర్నిర్మాణముపై ఆశలు పెట్టుకొనుటకంటె అవివేక ముండదు.

మన సంకెళ్లు పోయేదాకా కునుకు పోరాదు

శ్రీ సంపూర్ణానంద సందేశం

కాశి, జనవరి 17 —

సంయుక్తరాష్ట్రి మాజీ విద్యాశాఖా మంత్రి శ్రీ సంపూర్ణానందగారు క్రింది ప్రకటన చేశారు.

జనవరి 26 వ తేదీ వస్తోంది. ప్రతియేడు గూడా ఆరోజున మనము స్వతంత్రదినోత్సవాలు జరుపుకొన్నాము. ఇపుడు మన జాలీయజీవనంలో నిరాశ నిస్పృహ తాండవిస్తున్నాయి. ఈ సమయంలో స్వతంత్ర దినోత్సవప్రాధాన్యాన్ని మనం మరిచిపోయినా హర్షమే. కాని అదిమాత్రం జరగవలసిరావడం దురదృష్టం. ఈ సందర్భంలో దేశంలోఉండే నాలుగు సిరులందరికీ కాంగ్రెసువారు కానీండి, కాంగ్రెసేతరులు కానీండి, నాదో విన్నపం ఉంది. డెయిర్యలో యెందరో మన దేశభక్తులు కారాగార క్లేశాలతో క్రుంగిపోతున్నారు. ఆనాడు వారిని స్మరించి వారికుటుంబాలు పస్తుపడుకోకుండా వారి కష్టాలను గట్టెక్కించడానికి ఉడుతాభక్తితో ప్రతివారు సహాయంచేయాలని కంకణం కట్టుకోవాలి.

మన అభిప్రాయాలు వేరుకావచ్చు. మన పద్ధతులు భిన్నం కావచ్చు. మన సంకెళ్లింకా కిడిపోలేదని ఎవరూ మరువరాదు. ఆ సంకెళ్లు వీడిపోయేదాకా స్వేచ్ఛాసెలకోసేదాకా మన మెవ్వరూ కూడా కునుకుపోరాదు. ప్రపంచ శాంతికి స్వతంత్ర భారతదేశం మంచి అండగా ఉంటుంది. భారత స్వాతంత్ర్యమంటే అలసత్వం జూపుతూన్న వారి విషయాన్ని నిర్లక్ష్యం చేయరాదు.

బ్రిటిష్ టాంకుల ఉత్పత్తి

ఇపుడు సంతృప్తికరంగా నున్నట్లు చర్చిలు ప్రకటన

వెస్టుమినిస్టరు, జనవరి 20 —

బ్రిటిషుటాంకుల ఉత్పత్తి యిపుడు సంతృప్తికరంగా సాగుచున్నదనియు, అది మంచిరకముగా కూడా తయారగుచున్నదనియు బ్రిటిషుప్రధాని చర్చిలుగారు వ్రాతమూలకమైన ప్రత్యుత్తరములో యీ దినం కామన్సు సభయందు చెప్పిరి. అమెరికా నుండికూడా మంచిసప్లయిలు అందుచున్నవి అందువల్ల ముందు జరుగనున్న యుద్ధచర్యలలో చాల్గానే బ్రిటిషుసైన్యాలకు ఉపకరణములు సంపూర్ణముగా నుండు నని.

మిత్రసేనానులకు రాజుగారి దర్శనం

లండను, జనవరి 20 —

మిత్రదండయాత్రసేనానులగు జనరలు ఈసెన్ హోవర్, ఏర్ చీఫ్ మార్షలు సర్ ఫ్రాంక్ లీమల్లోరిగార్లకు రాజుగారీరోజు బకింగుహాముర్యాలమందిరంలో దర్శనమిచ్చారు. ఏర్ చీఫ్ మార్షలు మొదట రాజుగారిని దర్శించెను. అరగంట తరువాత మిత్రదండయాత్ర సర్వసేనాని ఈసెన్ హోవర్ గారు అరుదెంచి రాజుగారితో కొంతసేపు సంభాషించిరి

మదురాసు రక్షణ యేర్పాట్లు

డిఫెన్సు సభ్యుని సంతృప్తి

మదరాసు, జనవరి 21 —

శ్రీ ఎస్. వరదరాజులు నాయుడుగారు, ఇండియా ప్రభుత్వం యిచ్చిన సభ్యులు నేడు మదరాసులో పత్రికా సంపాదకులు, ప్రతినిధులు సభయందు, మదరాసు నగర రక్షణ యేర్పాటులు, ఏ. ఆర్. పి. ఏర్పాటులు సంతృప్తికరముగ నున్నవని పలికిరి.

పత్రికా ప్రతినిధులు వారు ప్రజాయుద్ధ మంత్రివర్గమునందు సభ్యులుగ చేర్చుకొనబడినందుకు అభినందించి, వారచట తమ పదవిని దేశోపయోగముగ నిర్వహించెదరని ఆశించుచున్నామనిరి. అంగుళ సర్ నూనుగారు కృతజ్ఞతలు చెప్పుచు, యుద్ధమంత్రివర్గం వారికు 1941 లో ఒక సారి హోజరయి యుంటిననియు, అచట పని లన్నిటిని పేరు పేరు కమిటీలకు ఒప్పగించబడునని యు, తమ ఆదేశానుసారము మరువక తమ కార్యము నిర్వహింతుమనియు చెప్పిరి.

మదరాసు నగరంలో ఎ. ఆర్. పి శాఖలన్నిటి చాల సమర్థతతో నిర్వహింపబడుచున్నపనియు, యితర చోట్ల కన్న బాగా నున్నపనియు తమ అభిప్రాయం తెలిపిరి.

అస్సాం, బెంగాలు, మదరాసు రాష్ట్రములు మూడింటికి ప్రమాదావకాశములు సమానంగానున్నవి. కనుక, మూడింట ఎ ఆర్. పి. ఏర్పాటులు రక్షణ యేర్పాటుల యందు ప్రజలు బాగా తోడ్పడవలసిన అవసరం గలదనిరి.

ప్ర—శత్రువిమానం వచ్చే ముందు ఎంత వ్యవధిలో హెచ్చరిక చేయగలరు

నూనుగారు—రాక సూచన అధికారులకు తెలియగానే, హెచ్చరించెదరు. ఒక్క విమానం వచ్చినా ప్రజలకు హెచ్చరిక తెలిపెదరనిరి

రక్షణగోతులు పరిశుభ్రంగా నుండలేదు దానిగూర్చి దళులు పుచ్చుకున్నారా యనియడుగ, ఆదిని లండనులోను కలకత్తాలోను గూడ గోతులవిషయం అట్లే యుండెననియు, దానిగూర్చి తగు శ్రద్ధ గైకొనబడుచున్నదనియు, ప్రజలు గూడ శ్రద్ధగల్గి వాటిని పాడుచేయువారిని మందలించుచుండవలెననిరి

భారతదేశం మొత్తంపై రక్షణయేర్పాట్లు సైనిక సంఖ్యలోను, విమానాశ్రయములందు పరికరములందు ఏటేట ఎక్కువ పెరుగుచు చాల సంతృప్తికరంగా నుందని నూనుగారు తెలిపిరి.

కాయగూరలు ఆహార పదార్థములను కొనుటయందు మిలిటరీవారు సివిలుప్రజలతో పోటీ చేయుచున్నారనియు, అందుచే ప్రజలకు సరకు లభించుటలేదనియు, హెల్సుగారు నూచింపగా, బహిరంగమయిన మార్కెటులో ఎవరిని కొనరాదని వారించుట కష్టమనియు, అయినను సైనికులు తమకు కావలసిన కాయగూరలు తామే పండించుకొను చున్నారనియు, డిఫెన్సు సభ్యులు తెలిపిరి బెంగాలులో సైనికులే పేదప్రజలకు తమ సరకు చాలయిచ్చి తోడ్పడిరనిరి

ఆహార ధాన్యాల గరిష్ఠ ధరలు

రాష్ట్రీయప్రభుత్వాలు ప్రకటించును

న్యూఢిల్లీ, జనవరి 20 —

రాగులు జొన్నల బోరుధరల గరిష్ఠ పరిమాణములను నిర్ణయించుటకు ఇండియా ప్రభుత్వం నిశ్చయించియున్నదని అధికారవర్గములు తెలుపుచున్నవి. ఈ ధరలను రాష్ట్రీయ ప్రభుత్వాలు ప్రకటించును బియ్యం ధర విషయములో తక్కువరకం సరకు తగినట్లు గరిష్ఠ ధరలు నిర్ణయించాలని అభిప్రాయమైయున్నది. సాధ్యమైనంత త్వరలో భారతదేశమంతటను ఆహార ధాన్యాల ధరలలో తేడా లేకుండాచేయుట ఇండియాప్రభుత్వ విధానముగా నున్నది.

సోవియట్ ప్రకటన అవసరం

ప్రత్యేక సంధినిగూర్చి అపోహలు

మాస్కో, జనవరి 20 —

ప్రత్యేక సంధికోసం బ్రిటిషు జర్మను ప్రతినిధులు స్పెయినులో సంప్రదించారని ప్రచారం చేయబడినవార్త అబద్ధమని బ్రిటిష్ సమాచారకార్యాలయప్రకటనగా మాస్కో పత్రికలన్నీ ప్రకటించినటంవల్లా, రేడియో ద్వారా చెప్పటంవల్లా తప్ప, అసలు ఇల్లాంటికథ ఒకటుందని చాలామంది రష్యన్లకు తెలియనే తెలియదని రాయిటర్సు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ప్రచారంచేసిన పత్రిక అల్లాంటివార్తను ప్రచురించినపుడు, బ్రిటిషువాళ్లకు మంచి విశ్వాసం కలగాలంటే అధికారయుతమైన సోవియట్ ప్రకటన ఒకటి అవసరమని ఇచ్చిటి బ్రిటిషు విషయజ్ఞులు అనుకుంటున్నారు.

వంటచెరకు తాత్కాలికపు రేషనింగు

అడ్వైజరు రామమూర్తిగారి సూచన

మదరాసులో నేడు ధరలు తక్కువగ నున్నవి

మదరాసు, జనవరి 21 —

శ్రీ ధర్మరావుమూర్తిగారు, అడ్వైజరు నేడు పత్రికా ప్రతినిధుల సభలో కట్టెల రేషనింగు యేర్పాటులను గూర్చి యిట్లు తెలిపిరి —

మదరాసు నగరంలో వంటచెరకు రేషనింగు స్కీమును నివిలు సప్లయిసు కమిషనరు గారిచే అమలుచేసిరి. రేషనుకార్డులు పంపకం పూర్తికాగానే రేషనింగు అమలు జరుపుటకు ఉత్తరువు యీయబడెను. కుటుంబాల సంఖ్య లెపుడే గైకొనబడెను. రేషనింగు ఆర్డరు ప్రకటించబడెను.

ప్రభుత్వంవారు పెట్టుబడిపెట్టి నాల్గు చోటు వ్యాపార దుకాణములు స్వయంగా నిర్వహింతురు 300 చిల్లర దుకాణాల ద్వారా సరకు పంపకం చేయుదురు. కట్టెలు వాడేవారు వారి వారి ఆదాయాన్ని బట్టి నాల్గు తరగతులుగ విభజింపబడిరి ఒకొక్కతరగతికి, వారి బియ్యంరేషను పరిమితి ననుసరించి కట్టెల సప్లయి పరిమితి నిర్ణయించబడింది. మొత్తం సెలకు 11,500 టన్నులు నగరంలో ఖర్చగునట్లు అంచనా వేయబడెను.

సరకు నిలవచేసిన పిమ్మటగాని రేషనింగు ప్రారంభింప వీలులేదు. రవాణా సౌకర్యాలు చాలక యిపుడుపుడే నిలవచేయుటకు వీలు లేకుండెను జిల్లాలలో నిలువయుంచిన సరకు మదరాసునకు వీలయినంతత్వరలో తెప్పించుటకు రిగు యేర్పాటులు జరుగుచున్నవి. కాని ఎట్లయిన కొన్ని వారాలు అగును కనుకను, యీలోగా కొంచెంకూడ సరకు దొరకక ప్రజలు కష్టపడుచున్నారు నను; చిల్లర అమ్మకం దుకాణాలు, నిర్ణయించి, రేషనుకార్డులు పంపకం పూర్తికాగానే, తాత్కాలికంగా ఒక రేషనింగు విధానం అమలు జరుపబడును. సివిలు సప్లయిసు కమిషనరు అడ్వైజరు ప్రారంభించే లేదే నిర్ణయించుకు తాత్కాలిక యేర్పాటు ప్రకారం, అసలు రేషనింగులో నిర్ణయించిన సరకులో సగం యివ్వబడును. సరకు నిలవ అయినాక పూర్తిగోటా యివ్వబడును.

ఈ స్కీము అమలు జరుపుటకు ఒక ఫ్యూయలు డిస్ట్రిబ్యూషను ఆఫీసరు, ఫ్యూయలు రిజర్వు ఆఫీసరు నలుగురు డిపో సూపర్నింటులు నిర్ణయింపబడుదురు.

మదరాసులోనే ధరలు తక్కువ

ఇరవస్తువులు పప్పులు, నూనె వగైరా ధరలు విపరీతంగా పెరిగిపోవుచుండుట గూర్చి ప్రశ్నింపగా అడ్వైజరుగారు యిట్లు తెలిపిరి —

జీవితవ్యయం సూచన సంఖ్యలబట్టి జూడగా ఇండియాలో యితర నగరాలతో పోల్చిచూచిన, 1939 ఆగస్టునకు యిప్పటికి ఆ నగరాలలో ధర వరలు మూడునుండి నాల్గురెట్లు పెరుగగ, మదరాసులో పూర్తిగ రెండింతలేనా హెచ్చలేదు. మదరాసు రాష్ట్రంలోనే యితర పట్నములకన్న మదరాసు నగరంలో ధరలు తక్కువగ నున్నవనిరి.

మదరాసు రాష్ట్రమునందు కావలసిన వానికన్న యెక్కువగ వేరుశెనగనూనె తప్పయింకే తినుబండి వస్తువులు ఉత్పత్తికావు అని యితరచోట్ల కన్న తక్కువ ధరలనే యుండి. పప్పులు ఉత్తర హిందూస్థానం నుండి తెప్పించే యేర్పాటులు జరుగుచున్నవనిరి

రాజా కాజా ప్రసాద్ బహదూరు చావు

బొంబాయి, జనవరి 20 —

శ్రీ॥ శ్రీ॥ త్రి కిషన్‌ప్రసాద్ బహదూరు (హైదరాబాదు) గారి జ్యేష్ఠకుమారుడు రాజా కాజా ప్రసాద్ బహదూరు (30) గారి మరణమునుగూర్చి యీదినం బొంబాయి కోర్టు కోర్టులో జరిగిన విచారణయందు ఆయన స్వీకరించిన మరణశాసనము పొలీసువారు చదివి వినిపించిరి. గత డిశెంబరు 25 వ తేదీని అరేబియా సముద్రమహాలు హోటలులో నిద్రపోయి యుండెను. త్రాగిన మత్తులో అతడు ఎవరు పడుకగదని గ్రహించని మరొకగది కాబోలు కాలుజారి పడెను. ఇదంతా విషయమై యేకోర్టు అన్యాయం జరిగియుండునని జూరీ అనుకోవలసి లేదు

రాకపోకలు

మదరాసు, జనవరి 21 —

రాయల్ యస్. ఎ. గ్రామగారు రాష్ట్రీయ సమాచారం కంట్రోలు నిన్న సాయంత్రం త్రికాకినాడ, స్పెషలు డ్యూటీ చీఫ్ ఇంజనీరు హోదా. ఆర్ డోగ్రా గారు కర్నూలుకు, శ్రీ కే. రామనిమినాన్ ఐ. సి. ఎస్ గారు విశాఖపట్నానికు వెళ్లారు.

కామన్సుసభలో ప్రశ్నలు

[illegible] యి [illegible] పుండేది. [illegible] నగరకు వాని పంపకం [illegible] జరుపడికాదు. ఎప్పుడు అడ్డు నెక్కువ [illegible] తూర్పు ప్రాంతాలలో విద్యాశాలలు, నేత్యులు మిలిటరీవారి సహాయక సంస్థల వద్దనే ఉపయోగపడ్డ [illegible] పంపకం [illegible] 27 రూపాయల ధరకు ప్రజలకు క్వింటెను అమ్మకం జరుగుచున్నదని నాకు తెలిసింది స్థానికముగా సప్లయి కొనవలసిన తావులలో స్థానికుల కొంతగనిల్వ క్రిందకు పోయింది సుమారుగా దొంగనిల్వ సరకు చాలా ఎక్కువ ధరలకు గాని దొరకగు.'

బెంగాల్‌లో కోళకు కూలీలు దక్కనైగాని, మరికారణంవల్లగానీ ఆటంకం కలగదనీ యీపర్యాయం పంట పూర్తిగా రాకపోదనీ ఇండియామంత్రి ప్రకటించెను బెంగాల్‌లో కలరా, మలేరియా తగ్గిపోతున్నవిగాని, యింకా మెత్తగా అంటిమూలాన బాధ తప్పడం లేదట. 1943-లోని ఆఖరు 5 మాసములలో 10 లక్షల మందికి మంచి జరుగ [illegible] లేక వ్యాధిపీడితులై మరణించలేదని ఇండియా గవర్నమెంట్ అంచనా తెలిపిందట. డిసెంబర్ 28 వ తేదీవరకు మిలిటరీ వైద్య బృందములు 1,28,000 మంది రోగులకు చికిత్సచేసినవట 15 లక్షలమందికి కలరా టీకాలు వేశారట

ఇండియాలో యుద్ధం చాలకాలంగా సాధారణదృశ్యమే నంటిరిగదా, యుద్ధం రాకుండా జయగానికి తగినట్టిసూచన లించి వరకు ఎవ్వరూ చేయలేదే అని సోరెన్సన్ అడిగిన ప్రశ్నకు ఎమెరీ ఈ విధంగా సమాధానమిచ్చెను "ఇటీవల యుద్ధములు రావడం సాధారణమని నేనన లేదు సాధారణ పరిస్థితులలో యుద్ధం ఎక్కడైనా వచ్చేట్టుంటే, తన్నివారణకు జయప్రదంగానే దేశంలో కృషి జరిగేది ఇప్పుడు మరి ఓడలలో రవాణాసౌకర్యం లేక సూలాన చిక్కు ఏర్పడింది అయితే ఇది అసాధారణ పరిస్థితి. ఈ పరిస్థితిలో ఎన్నెన్ని నివారణోపాయములు సాధ్యమో అవన్నీ అవలంబింపబడినవి."

బొగ్గుగనులలో స్త్రీలు

లండన్, జనవరి 20.—

"బొగ్గుగనిలో నీవూ ఒక పనివాడవై, భార్యను వెంటబెట్టుక నెళ్లరాజాలవు? అని కమ్యూనిస్టు గెలూచర్, ఇండియాలో బొగ్గుగనులలో ఆడవారిచే పనిచేయించే సందర్భమైన చర్చలో, కామన్సుసభలో నేడు ఇండియా మంత్రిని ప్రశ్నించాడు.

భారతదేశంలో బొగ్గుగని పనివారలు చాలమంది పనులు వదలివెళ్ళడంవల్ల విధిలేక తాత్కాలికంగా ఆడవారిచేత పనులు చేయించవలసి వచ్చిందనీ, తమభార్యలకు తమతోగాటుగా పనులు గనులపద్ద లేకపోవడం కారణం గొప్పనే వారు పనులు చాలించుకొని వెళ్లడం తటస్థించిందనీ అంతకు పూర్వం చర్చలో ఎమెరీ ప్రకటించివుండెను.

బెంగాల్, బీహారు, మధ్యరాష్ట్రములలో ఆడవారిచేత బొగ్గుగనులలో పనిచేయిస్తున్నారనీ, అందుకుగాను ఆడవారు గనులలో పని చేయరాదని శాసించిన చట్టమును తాత్కాలికంగా రద్దుచేయడమైనదనీ, ఆరుసెలల కొక పర్యాయం ఈ సంగతి పునర్విచారింపబడుననీ ఇండియామంత్రి చెప్పెను. కూలీ మగవారి కంటే ఆడవారికి అంతేసటు ఆరడుగుల ఎత్తుకు లోపుగా వుండే గనులలో ఆడవారిని పనిచేయించరట. ఈ మరతులన్నీ శాసనంవలె అమలు జరిగేవేనట. అంతేగాక బొగ్గుధరలకు ప్రత్యేకంగా గని పని వారల కుటుంబాలకు దైనందిన అవసరములను సప్లయి చేయించే పద్ధతి అమలులో వున్నదట. వారి విద్య, ఆరోగ్యసౌకర్యములకు అధికారులు ఏర్పాటులు చేశారట.

ఇండియాలోనుండి 'గనులలో ఆడవారిని పనిచేయించే పద్ధతి'ని ఇంగ్లండులోకి సైతం చల్లగా ప్రవేశపెట్టే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి గలదా? అని కార్మిక పక్షసభ్యుడు లోగన్ ప్రశ్నించగా ఇండియా మంత్రి "ఇండియా పరిస్థితులు వేరు. అక్కడైనా యిది తాత్కాలికమైన ఏర్పాటనే నేను విశ్వసిస్తున్నాను." అని ప్రత్యుత్తరమిచ్చెను.

40 కోట్ల జనాభాగల దేశంలో (అందులో సగం మంది మగవారై వుండగా) ఆడవారిని ప్రత్యేకంగా గనులలో పనిపాటులకు నియోగించవలసిన అవసరం కలిగిందని, ఎమెరీ సభ్యులకు తెలియజెప్పుతున్నాడు గదూ! అని లేబర్ పార్టీసభ్యుడు స్లోన్ చేసిన వ్యాఖ్యకు ఎమెరీ ఈ విధంగా బదులు చెప్పెను. "ఇండియా పెద్దదేశంగావడం, జనాభా అధికమైనమాట వాస్తవమే గాని గనుల చుట్టుపట్ల వుండే జనం, లేక గనులలో పనులకు అలవాటుపడే జనం మాత్రం అల్పసంఖ్యాకులని నాకు తెలుసుకోగలిగాను."

ఇండియామంత్రి సమాధానాలు పార్శ్వసోర్సుమాకు సంతృప్తికరంగా లేవట. వీరి సంతి త్వరలో మళ్ళీ ఈ విషయమై కామన్సులో ఒక అత్యర్థన పెంటు ప్రతిపాదనం తాను ప్రవేశపెట్టబోతున్నట్లు లేబర్ ప్రకటించెను

ఒరిస్సాలో ఆహార పరిస్థితి

కాంగ్రెసు అసెంబ్లీ సభ్యుల నిశ్చయం

కటకం, జనవరి 20 —

ఒరిస్సా రాష్ట్రములో ఆహారస్థితి యుద్ధంవల్ల కలిగిన స్థితిగతులను ఆలోచించి ఒరిస్సా అసెంబ్లీ కాంగ్రెసుపార్టీకి చెందిన 7 గురు సభ్యులు మంత్రివర్గ పరిపాలనా విధానమును బలపరచుటకు నిశ్చయించియున్నారు. ఇండియా రాజ్యాంగచట్టపు అమలు విషయమై కాంగ్రెసు ఏకీభవించియున్నప్పటికి ఆహారకొరత యుద్ధస్థితి గల ప్రస్తుత కష్టస్థితిలో ప్రభుత్వపరిపాలనా విధానమునకు సహాయపడుటే ధర్మమని తాము తలుస్తున్నట్లు వారు ప్రకటించిరి. పై ప్రకటనను శ్రీ జగన్నాథ మిశ్రా (కార్యదర్శి) శ్రీ జగబంధుసింగు, శ్రీ చంద్రధర జెనా, శ్రీ ప్రహ్లాదరాయి లత్, శ్రీ బి. సి. భార్, శ్రీ పుణ్యాపైలో, భీరధ్ భాయిగార్లు సంతకం చేశారు.

యుద్ధానంతర పునర్నిర్మాణకార్యములు

కొత్త ఉద్యోగుల నియామకము

న్యూఢిల్లీ, జనవరి 20 —

యుద్ధానంతర పునర్నిర్మాణ పనులు నిర్వహించుటకుగాను నిపుణులను బొగ్గు కమిషనరు స్టీల్ కంట్రోలరు యింకా నలుగురు డెవలప్‌మెంటు ఆఫీసర్లు సెలకు 500 పౌనులు అనగా 6 వేల రూపాయలకుపైగా జీతంతో నియమింపబడియున్నారని తెలుస్తున్నది. కార్యవర్గ సభ్యుల కన్నను ఎక్కువయగ వీరిజీతాలు తగనివై యున్నవని అనధికార వర్గాల అభిప్రాయమైయున్నది. ఈ విషయము బహుశా రాబోవు అసెంబ్లీ సమావేశంలో చర్చకు రానచ్చును.

భారతవాణిజ్యసంఘసభ

న్యూఢిల్లీ, జనవరి 20.—

భారతవాణిజ్య సంఘవార్షికసభ యిక్కడ రాబోవు మార్చి 4, 5 వ తేదీలలో జరుగును. దాని కార్యవర్గ సభ మాత్రం మార్చి 3 వ తేదీ జరుగును. (స్వ. వి)

బసురేట్ల మార్పు

చెన్నపురి, జనవరి 21.—

మదరాసులో నిన్నటినుండి బసురేట్లు తిరిగి మార్చిరి ఇటీవల ఎక్కువచేసిన రేట్లు కొంచెం తగ్గించిరి, మొదటి నుకామునకు 0-1-0 ఆ తరువాతి 0-0-6 చొప్పున రేట్లు గలవు. హైకోర్టు నుండి మైలాపూరువరకు 0-3-0, ఆళ్వారు పేటకు 0-2-6 రేట్లు గలవు. అడయారు 0-4-0, మైలాపూరునుండి రాయపురం 4½ అ. గలవు.

ఉద్యోగుల మార్పు

పి. ఎం. నాయకుగారు ఐ. సి. ఎస్. నర్సాపూరు కలెక్టరు జనవరి 24 నుండి 5 వారాలు సెలకొరకుగబడిరి.

టి. లోగనాథనుదల్యారు సెంట్రలు సర్కిలునందు, కే ఎస్. రామమూర్తిగారు ఉత్తర సర్కిలునందు ఎగ్జిక్యుటివు ఇంజనీరులుగ నియమింపబడిరి.

కే ఎస్ కృష్ణస్వామి అయ్యరుగారు, డిస్ట్రిక్టలక్టరు ఇండియా ప్రభుత్వంవారిచే మదరాసు ఎంప్లాయిమెంటు ఎక్సేంజి మేనేజరు నియమింపబడిరి వారిస్థానే ఎ. ఉత్తాంరామనుగారు, అసిస్టెంటు లేబరు కమిషనరుగ నియమింపబడిరి.

బాపట్లకు న్యూసువెండరు కావాలి

బాపట్లలో మా పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు న్యూసువెండరు కావాలి స్థానికముగా మంచి పలుకుబడి పత్రికా

ఆంధ్ర రాష్ట్ర హిందీ మహాసభ

సంద్యాల సమావేశం తీర్మానాలు

(స్వకీయవిలేఖరి)

సంద్యాల, జనవరి 17

14 వ ఆంధ్రరాష్ట్ర హిందీమహాసభ శనివారం, ఆదివారం రోజులందు ప్రవాసదీపనమునందు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను జరిగింది. ఆంధ్ర దేశపు అన్ని ప్రాంతములనుండియు చాలామంది ప్రతినిధులు మహాసభకు వచ్చిరి

ప్రార్థనానంతరము ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీయుత రాజా పెద్దసుబ్బాయుడుగారు ప్రతినిధులకును, యితరులకును స్వాగతమిస్తూ రాయలసీమ ప్రాచీన ఔన్నత్యమును తెలియపర్చి, హిందీ ప్రచారము విరివిగా జనసామాన్యమునకు రాయలసీమవాసుల నుండియే ప్రచారకులను తయారుచేసి కృషి సల్పవలసినదిగా చెప్పిరి

అనంతరము శ్రీయుత కొంకుమర్లె నాగభూషణరావు బి. ఏ. బి. ఎల్. గారు (బెజవాడ) మహాసభను ప్రారంభించుచూ, తగు విద్యావ్యాప్తి లేనందున భారతీయులందు ఐక్యత పెంపొందియుండలేదనీ, హిందీభాషా ప్రాపకంద్వారా అట్టి ఐక్యత గల్గగలదనిరి. "జాతీయాభ్యుదయమునకు వృత్తి విద్య అవసరము. గాంధిజీ వాస్తవ విద్యావిధానాన్ని అనుసరిస్తే దేశము అతిశీఘ్రంగా వున్నతస్థితిని పొందగలదు. ఏకదేశభాష దేశాభ్యుదయమునకు అవసరము. రాచకార్యములకు రాజభాష అవసరము. రాజభాషన గౌరవింపక తప్పదు" అనిరి.

హిందీ నభ్యసించుటకు విపుల తగాదాల పాటింప నవసరములేదనియు, ఏలిపెయైనను ఒకటేయనియు, ఉర్దూయైనను, నాగరియైనను, లేక రోమన్ లిపియైనను సమానముగా నంగీకరింప నవుననియు చెప్పిరి ప్రస్తుతమున దేశరక్షణకు హిందీ నేర్పుట మిలిటరీ అధికార్లకు తప్పదయ్యెననియు దానిని గమనించియైను ప్రభుత్వమువారు హిందీని నిర్బంధముగా అన్ని విద్యాసంస్థలందు నేర్పునట్టుగా ఏర్పాటుచేయ నవునని సూచించిరి, ఎల్లరును హిందీని నేర్చి దైనందిన కృతకు తోడ్పడవలసినదనీ, హిందీప్రచారమునకు ధనికులు పుచితము దశసహాయము గావింపవలసినదని కోరుచూ మహాసభను ప్రారంభించిరి.

శ్రీయుత గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు అనంతరం తమ అధ్యక్షోపన్యాసం మొదలెంగిరి. (అధ్యక్షోపన్యాసము సోమవారం ఆంధ్రపత్రికలో ప్రకటింపబడినది.)

సందేశములు

మహాసభకు రాజాలేక జయప్రదముగా జరుగకోరుచూ శ్రీయుత కొండా వెంకటప్పయ్యపంతులుగారును, కాశీవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ యస్. రాధాకృష్ణనుగారును, శ్రీయుత సి. రాజగోపాలాచారిగారును, కేరళప్రాంతీయ హిందీ మహాసభ కార్యదర్శి శ్రీయుత దేవదూత విద్యార్థిగారును, యితరులును పంపిన సందేశములు, సభవారికి కార్యదర్శియగు శ్రీయుత రేవనూరు రామారావుగారు చదివి వినిపించిరి. కర్నూలుజిల్లా హిందీప్రేమి మండలి పక్షమున ఒక స్వాగతపత్రమును, మహాసభాధ్యక్షులగు శ్రీయుత గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారికి సమర్పించబడెను.

శ్రీ శరచ్చంద్ర చటర్జీ విరచితమైన "పూజారిణి" అను హిందీ నాటకమును భీమవరం హిందుస్థానీ ప్రేమిమండలివారు శ్రీ మహానందీశ్వర గోపరక్షణ శాలయందు శనివారంరాత్రి ప్రదర్శించిరి. స్థానిక డిల్లాయున సబు శ్రీయుత దాడి గోవిందరాజులు నాయుడుగారు అధ్యక్షతవహించిరి. స్థానిక సబ్‌కలెక్టరుగారును, యితర ఉద్యోగులును నాటకమును దర్శించిరి.

ఆదివారం రోజున జరిగిన సమావేశమునందు కాకినాడ వాస్తవ్యులగు శ్రీయుత కొమందూరి శరభోపాచార్యులుగారు హిందీ భాషాప్రాముఖ్యంనుగూర్చి ఉపన్యసించిరి.

తీర్మానములు

ప్రస్తుత పరిస్థితుల గమనించి రాజకీయ ఖైదీలను వెంటనే విడుదలగావింపవలసినదిగానున్న, కాంగ్రెసు మంత్రివర్గములవారు అమలు చేసియుండిన హిందీనిరసన విధానమును మరల సెకండ్ స్టాండర్డ్‌లు నందు పాగించవలసినదిగాను ప్రభుత్వమువారిని కోరుచూ మహాసభవారు తీర్మానించిరి. ఆంధ్రదేశమందలి యువజన, విద్యార్థిసంఘములు హిందూస్థాని విద్యావ్యాప్తికి కృషిచేసి జాతీయభావైక్యతకు తోడ్పడవలసినదిగానున్న, మైసూరాబాదు రంగస్థానములో యితరులకన్న ఆంధ్రుల జనసంఖ్య ఎక్కువగా వున్నందున హిందుస్థానీ ప్రచారము చేయుటలో ప్రత్యేకముగా పుర్దూ లిపి, పుర్దూ భాషనే నిర్బంధం చేయవారు కోరిన లిపులద్వారా హిందీభాషను ప్రోత్సాహపర్చవలసినదిగానున్న, వారి వారి మాతృభాషలకు విద్యావిధానములో సంపూర్ణప్రాధాన్య మివ్వవలసిన దనియు తీర్మానించిరి. భారతదేశపు ప్రాంతీయ భాషలన్నిటియందును హిందుస్థానీ ప్రచారములో వాడబడుచున్న సాంకేతికపదములు, నాగరికపదములు, నాట్యమైనంతవరకు సమాన పదజాలమును నిర్ణయించి అందులకు పలయు నిఘంటువును త్వరలో నిర్మింపవలెనని విశ్వవిద్యాలయ సంఘమును ఆంధ్ర సాహిత్య సంస్థల అభిప్రాయము కోరి మద్యపాననిషేధము గుర్తుగావించినందులకు ప్రభుత్వమువారి ధైర్యమును మహాసభవారు అభినందించిరి. ఆంధ్రప్రచారకు లందరును నిర్మాణ కార్యక్రమమును గ్రామాల దేశాభ్యుదయమునకు తోడ్పడవలసినదిగా కోరబడిరి

వచ్చే సంవత్సరమున హిందీ మహాసభ పశ్చిమ గోదావరి జిల్లాయందు జరుపునట్లుగా ఆ జిల్లా ప్రతినిధుల ఆహ్వానము నంగీకరించి నిర్ణయించిరి.

చేతికాగితం పరిశ్రమ

శ్రీకాకుళంలో కేంద్ర స్థాపన

(మా విలేఖరి వలె)

శ్రీకాకుళం, జనవరి 18 —

చేతికాగితపు పరిశ్రమ ఆంధ్రదేశమున విపులమై వర్ధిల్లుటకు చేయుటకై 15 వ స్థానిక కైలాస్కూలు ప్రాంగణమందు బహిరంగసభ జరిగింది. సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు పుష్పాల కామేశ్వరరావు నాయుడుగారు, కోఆపరేటివ్ జాయింటు రిజిస్ట్రారు శ్రీ. యల. రామయ్యగారూ, కాగితం నిపుణులు తెక్నేటి వెంకటరాగారూ ప్రసంగించారు శ్రీ వెంకోబగారు భారతి కాగితపరిశ్రమనిర్మాణం సంగ్రహంగా నివేదించి, చేతికాగితం తయారు చేయు విధానమును ప్రత్యక్షంగా చూపిరి

పాఠశాలలలో ఈ పరిశ్రమ ప్రవేశపెట్టబడినదనియూ, ఈ పద్ధతి ఉపాధ్యాయుడుగా ఉంటున్నదనియు జాయింటు రిజిస్ట్రారుగారు చెప్పిరి.

ఇచట ఈ పరిశ్రమను స్థాపించుటకొక సంఘమును స్థాపింప నుద్యమించితిమనియూ 50 రూపాయిలు విలువగల 100 పేరుగల కాపలయుననీ తెలియజేయగా అప్పటికప్పుడే 20 మంది సభ్యులుగా చేరిరి.

తాటిబెల్లం పారిశ్రామిక సంఘం

రణస్థలం, జనవరి 18 —

పెన్న మధ్యాన్నం ఇచటి రక్షణ హాలులో ఆంధ్రదేశ తాటిబెల్లపు వారిశ్రామిక కార్మిక సంఘ ప్రథమవార్షికోత్సవం సి. వి. యల్ నరసింహరావుగారి అధ్యక్షతను జరిగింది. రాయగ శ్రీరామమూర్తిగారు ప్రతినిధుల నాహ్వానించుచు పారిశ్రామిక కూలి ఇబ్బందుల వివరించిరి. శ్రీ వెరుకువాడ నరసింహంగారు సభను ప్రారంభించిరి. చింతపల్లి నర్సయ్య, జొల్లా నారాయణమూర్తి, తంగిరాల కృష్ణానందతిలక్‌గారులు తాటిబెల్లం పారిశ్రామిక కార్మికులు పడుతున్న ఇబ్బందుల వివరించిరి. పారిశ్రామికపోలీ ఎక్సైజు శాఖవారివల్ల కలిగే కష్టాలను పేర్కొనిరి.

తాటిబెల్లం ధర పెంచవలసిందనీ, తాటిబెల్లం క్రయ, విక్రయ పారిశ్రామిక సహకారసంఘముల రిజిస్టరు చేయవలసిందనీ, కోరుతూ తీర్మానించిరి. కాంగ్రెసు నాయకుల విడుదల చేయవలసిందనీ, మద్యపాన నిషేధమును అమలుపరచ దుంచవలసిందనీకోరుతూ మరి రెండు తీర్మానముల గావించినారు.

విజయలక్ష్మి పండిట్‌కు సానుభూతి సందేశములు

అన్నదేవరపేట జమీందారిణి శ్రీమతి చుండూరి రత్నమ్మగారు, శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌గారికి, శిక్ష విధింపబడిన సందర్భమున, తమ సానుభూతిని తెలియజేస్తూ వ్రాసినారు

గుంటూరు మహిళా సంఘంవారు 18 వ తేదీ సమావేశమై అఖిలభారత మహిళా సంఘాధ్యక్షురాలగు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌గారికి కలిగిన విపత్తుకు విచారపడుతూ వారికి తమ సంఘ సానుభూతిని తెల్పుచూ తీర్మానించినారు

ప్యాపలి చేనేత సహకార సంఘం

16 వ తేదీ జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పి. బి. తిరుమలనాయుడు, యస్. రంగయ్యనాయుడు, యం. వెంకటప్ప, బి. ఏలేసు, యస్. నారాయణప్పగార్లు డైరెక్టరులుగా ఎన్నుకోబడినారు

కడపజిల్లాలో మద్యపాననిషేధ ప్రచారము

జనవరి 18 —కడపజిల్లా మద్యపాననిషేధ సంఘ కార్యదర్శిగారైన శ్రీ ఎం. కృష్ణస్వామి, బార్-ఎట్-లా గారి యీ జిల్లాలో మద్యపాననిషేధ ప్రచారము, తాలూకా జిల్లా కౌన్సిళ్ళన్నిటిలు మొదలగునవి జరుపుకొనుటకు రోలాటి ఆకేపయుండవలసిన జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. కె. డెట్లాఫ్, ఐ. సి. ఎస్ గారు తెలియజేసినారు.

ఇండియా గవర్నమెంటుట్టము క్రింద కమ్యూనిస్టు శ్రీ కె. నరసింహారెడ్డిగారిని పోలీసువారు కడపజిల్లా నుండి బహిష్కరించుటపై ఉద్యమించి నిరసన తెలియజేయుటకు ప్రజాసంఘములు సమావేశమగుట అధికారులకు అసహ్యమగుచున్నది.

ఆదోనిలో రేషనింగ్

జనవరి 18 — అయ్యం, పిన్నసాయిలు, కర్నూలు గోరుసుట్ట గ్రామంగా వుండి ఆదోనిలో రేషనింగు అమలుపరచనందున ప్రజలు నానాబాధలు పడుచున్నారని అధికారులకు ప్రజలు విన్నవించుకొంటున్నారు

డోమబాధితులకు వస్త్రదానం

కర్నూలు, జనవరి 18 —

కర్నూలుసీమ కరువు నివారణ సంఘం యిచ్చిన వస్త్రములు కొన్నింటిని ప్రస్తుతం కొండా వెంకటస్వయ్య సంగతులుగారు ఆదోని పరిసరాలకు పంపిరి. వస్త్రములను పంపిన వారిలో మహాసమ్మేళనములు, పరిషత్తులు ఉదారంగా వున్నారు.

చిత్తూరు జిల్లా ఆస్పత్రి

క్షయ్యోపశమన చికిత్సాలయం

కృష్ణా కలెక్టరు నాటి ప్రారంభోత్సవం జరిపినారు

కృష్ణయ్య, జనవరి 18 —

క్షయ యనునది ప్రమాదకరమైనదియు, ఏ విధమగు చికిత్సయు లభించనిది అని నిర్ణయించిన మతి వారి త్సాలయమునకు సంబంధించిన మతి వారి త్సాలయమునకు 11 వ తేదీన కృష్ణా జిల్లా కలెక్టరు దివాకరరావు గారు ప్రారంభోత్సవమును చేసి హాలికి వ్యాధిగ్రస్తులు సమర్పింపబడినది

స్వాతంత్ర్యపతి మంత్రి సమావేశాలు గాంధీ బోధనలు పాటించి ప్రతి ఆగ్రామ హోయలు లోపల బయటనుని బంధించారు వాగ్దానం నుండి పేవారు. ప్రభుత్వ సమీపంలోని కలుపు, వారి హాయిగా నిర్మించబడు పంకులు అన్ని సమైన పనులను శ్రద్ధగా చేయుచున్నారు కూడా కల్పించగలరు

గుంటూరు దివ్యజ్ఞాన సమాజం

గుంటూరు, జనవరి 18 —

నిన్న సాయంకాలము ఐదవ వార్షిక పరమందిరములో అనేకులు దివ్యజ్ఞాన సమాజపు డాక్టర్ శ్రీయుత యన్. శ్రీరాములుగారు విద్యార్థులకు "తమ సందేశమును తెల్పుచు మాట్లాడగా ప్రేమామృత పూడి వెంకటరంగయ్యగారు దివ్యజ్ఞాన సమాజము వారు చేయుచున్న పనినిగూర్చి ప్రసంగించిరి

నీయమైన వాక్యములను చెప్పారు దివ్యజ్ఞాన సమాజమే ప్రపంచ శాంతి కృషి చేకూర్చునని నుడివిరి. శ్రీయుత శ్రీరాము గారు మాట్లాడుచు, జాతీయ స్వాతంత్ర్యము భారతదేశమున కవశ్యమనియు, యీ విషయములో యేమాత్రము భేదాభిప్రాయము లేదనియు చెప్పిరి

శ్రీకాకుళంలో రేషనింగ్

జనవరి 18 —రేషనింగ్ ఇచట ప్రారంభించడానికి రేషనింగ్ ఆఫీసరు రామారావుగారు, కమీషనరు నాగభూషణంగారు అవసరమైన ఏర్పాట్లు అంతా చేకరించి సిద్ధం చేసినారు

సంక్రాంతి నాడు ప్రాంతమున గుర్కాడు వాసకురిసింది. తుఫానులో బోయిన ఇళ్లు ఇంకనూ సరిగా అమరనందున నీదలు ఆ రాత్రి చాలా బాధపడిరి

శ్రీకాకుళంలో వస్త్రదానం

జనవరి 18 —సర్ విజయరాగా రిచటకు వచ్చినప్పుడిచ్చిన 1 తానుల వస్త్రమును యిచటి ఆంధ్రసేవా సంఘంవారు 38 మంది తుఫానుబాధితులకు పంచిరి

హిందూపురం సంక్రాంతి వుత్సవాలు

జనవరి 18 —శ్రీ [illegible] విద్యాపీఠ యాజమాన్యమున శ్రీమాన్ శిరోమణి వరదాచార్యులుగారి అధ్యక్షత క్రింద 14, 15, 16 తేదీల్లో సంక్రాంతి వుత్సవాలు జరిగాయి. జమ్మలమడక మాధవశర్మ, గడియారం శేషశాస్త్రి, శతావధాని శేషశాస్త్రిగార్లు పాల్గొన్నారు. మాధవరాయ శర్మ, శేషశాస్త్రిగార్లకు సన్మానం కూడా జరిగింది.

ఆదోని

శ్రీ రాఘవన్‌గారు 14, 15, 16 తేదీలందు త్యాగిరాజ జయంత్యుత్సవములను, ఉదయము పూజా పురస్కారములతోనూ, సాయంకాలం గానసభలతోనూ జరిపినారు

నర్సరావుపేట

కనిన శనివారం కనకాంబల పురుషోత్తంగారి గృహమున గాయకులు సమావేశమై భజన కాలక్షేపమును చేసిరి. ద్రవ్యము ప్రోగుచేసి యిచట త్యాగరాయస్వామి పేర గానసమాజమును స్థాపించుటకు గాయకులు తీర్మానించుకొనిరి.

హిందూపురం

త్యాగరాయ సేవాసంఘంవారు 14 నుంచి 16 వరకు త్యాగరాజ బ్రహ్మోత్సవములను జరిపిరి. అన్నాచారి పెనుమయ్య, శిరోమణి వరదాచార్య, గవ్వట మృత్యుంజయ శాస్త్రి, శతావధాని శేషశాస్త్రిగారలు త్యాగరాజ కృతులలోని సాహిత్యమును గూర్చి ఉపన్యాసములు సాగించిరి.

చిత్తూరు

జనవరి 17 [illegible] "ధర్మపథ, ప్రపంచధోరణి" [illegible] అనే విషయముపై ఉపన్యసించిరి. [illegible] ఆధ్యక్షత వహించిరి

ఆదోనిలో రేషనింగ్

జనవరి 18 — అయ్యం, పిన్నసాయిలు, కర్నూలు గోరుసుట్ట గ్రామంగా వుండి ఆదోనిలో రేషనింగు అమలుపరచనందున ప్రజలు నానాబాధలు పడుచున్నారని అధికారులకు ప్రజలు విన్నవించుకొంటున్నారు

డోమబాధితులకు వస్త్రదానం

కర్నూలు, జనవరి 18 —

కర్నూలుసీమ కరువు నివారణ సంఘం యిచ్చిన వస్త్రములు కొన్నింటిని ప్రస్తుతం కొండా వెంకటస్వయ్య సంగతులుగారు ఆదోని పరిసరాలకు పంపిరి. వస్త్రములను పంపిన వారిలో మహాసమ్మేళనములు, పరిషత్తులు ఉదారంగా వున్నారు.

గోదావరి పుష్కరము—"రేషనింగు"

(మా మిత్రుడి దలకటకు గ్రాసపుగారు)

రాజమండ్రి, జనవరి 18 —

ఈ యేడు [illegible] పుష్కరములు వస్తున్నవి ఆ సమయానికి రాజమండ్రిలో రోటిలింగాలయాత్రకు ప్రతి [illegible] లక్షలకొలది ప్రజలు రావచ్చును పెట్టి [illegible] ఇలాగా ప్రతి 15 వ తేదీ నుంచి చెన్నపట్నానిలోని అన్ని మునిసిపాలిటీలలోను ధాన్యం వగైరా ఆహారవస్తువులకు రేషనింగు ప్రవేశపెట్టబడుననిలో ప్రభుత్వమువారు నోటీసుచేసి రేషనింగు పద్ధతి సామాన్య సందర్భములలో మంచిదే కావచ్చును కాని లక్షలకొలది ప్రజ ప్రతి నిత్యమూ వచ్చిపోయేందర్భమందు యీ పుష్కర సమయములో కేవలమే తిన బండారపుసామాగ్రి సప్లయిచేయ మన్నదియే ప్రభుత్వానికైనా సామాన్యవిషయముకాదు అట్లాంటప్పుడే వస్తుసరఫరాలు మామూలుగా ప్రజానీకానికి వదలివేసి, సరళ నిరూపకమును మాత్రము ప్రభుత్వము చేస్తూ పూర్తి రేషనింగు పద్ధతిని మాత్రము ఒక్క రాజమండ్రి మునిసిపాలిటీలో పుష్కరాలవంటి సమయానికి వాయిదా వేయించవలసి యని నా అభిప్రాయము ఇందుగూర్చి రాజమండ్రి పౌరప్రముఖులు పుర పాలక సంఘమువారును సంబంధించి శ్రద్ధచేసి తమ యభిప్రాయమును ప్రభుత్వమువారికి తెలియజేయుట యవసరము.

శ్రీకాకుళంలో రేషనింగ్

జనవరి 18 —రేషనింగ్ ఇచట ప్రారంభించడానికి రేషనింగ్ ఆఫీసరు రామారావుగారు, కమీషనరు నాగభూషణంగారు అవసరమైన ఏర్పాట్లు అంతా చేకరించి సిద్ధం చేసినారు

సంక్రాంతి నాడు ప్రాంతమున గుర్కాడు వాసకురిసింది. తుఫానులో బోయిన ఇళ్లు ఇంకనూ సరిగా అమరనందున నీదలు ఆ రాత్రి చాలా బాధపడిరి

శ్రీకాకుళంలో వస్త్రదానం

జనవరి 18 —సర్ విజయరాగా రిచటకు వచ్చినప్పుడిచ్చిన 1 తానుల వస్త్రమును యిచటి ఆంధ్రసేవా సంఘంవారు 38 మంది తుఫానుబాధితులకు పంచిరి

హిందూపురం సంక్రాంతి వుత్సవాలు

జనవరి 18 —శ్రీ [illegible] విద్యాపీఠ యాజమాన్యమున శ్రీమాన్ శిరోమణి వరదాచార్యులుగారి అధ్యక్షత క్రింద 14, 15, 16 తేదీల్లో సంక్రాంతి వుత్సవాలు జరిగాయి. జమ్మలమడక మాధవశర్మ, గడియారం శేషశాస్త్రి, శతావధాని శేషశాస్త్రిగార్లు పాల్గొన్నారు. మాధవరాయ శర్మ, శేషశాస్త్రిగార్లకు సన్మానం కూడా జరిగింది.

ఆదోని

శ్రీ రాఘవన్‌గారు 14, 15, 16 తేదీలందు త్యాగిరాజ జయంత్యుత్సవములను, ఉదయము పూజా పురస్కారములతోనూ, సాయంకాలం గానసభలతోనూ జరిపినారు

నర్సరావుపేట

కనిన శనివారం కనకాంబల పురుషోత్తంగారి గృహమున గాయకులు సమావేశమై భజన కాలక్షేపమును చేసిరి. ద్రవ్యము ప్రోగుచేసి యిచట త్యాగరాయస్వామి పేర గానసమాజమును స్థాపించుటకు గాయకులు తీర్మానించుకొనిరి.

హిందూపురం

త్యాగరాయ సేవాసంఘంవారు 14 నుంచి 16 వరకు త్యాగరాజ బ్రహ్మోత్సవములను జరిపిరి. అన్నాచారి పెనుమయ్య, శిరోమణి వరదాచార్య, గవ్వట మృత్యుంజయ శాస్త్రి, శతావధాని శేషశాస్త్రిగారలు త్యాగరాజ కృతులలోని సాహిత్యమును గూర్చి ఉపన్యాసములు సాగించిరి.

చిత్తూరు

జనవరి 17 [illegible] "ధర్మపథ, ప్రపంచధోరణి" [illegible] అనే విషయముపై ఉపన్యసించిరి. [illegible] ఆధ్యక్షత వహించిరి

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లిమిటెడ్., బొంబాయి

31-12-1943 తో అంతమయిన సంవత్సరమునకు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ బ్యాంకువారు అందించిన [illegible] లాభములు, క్రితపు సంవత్సరం 'బ్రాంచీలు' చేసిన మేలుతోటి సహా, బ్యాంకుకు రు 1,17,14,463 ల నికరలాభము కలిగినది. ఇందునుంచి ఈ (43) సంవత్సరమునకు రు 8,40,660 లు ఆడిట్ ఇంకా [illegible] డివిడెండును, 6 వత్సరమంతకు 10% కు వస్తునట్లు రు. 8,40,660 ల ఫైనల్ డివిడెండును, పరు 1 కి అ. 8 ల చొప్పున అనగా పాలుకు 2% అనునట్లు రు 3,36,264 ల బోనసును ఇవ్వబడినది. ఇన్‌కంటాక్సు, సూపర్‌టాక్సుల కొరకు రు. 60,00,000 లు ప్రత్యేకింపబడినది. సింకింగ్ ఫండుకు రు. 3,00,000 లు, బ్యాంకు పెట్టుబడులకు రు. 5,00,000 లు, రిజర్వు ఫండుకు రు 12,00,000 లును ట్రాన్స్‌ఫరు చేయబడినది. బ్యాంకు ఉద్యోగుల బోనసుకుగాను రు 6,60,000 ఉంచబడినది. ఇక మిగిలిన మొత్తము రు 10,96,879 లు 1944-లోకు నికరమగుచున్నది.

ఆరోగ్య మందిరము

సర్కసు మైదానము

గవర్నరుపేట — బెజవాడ.

ఈ యుద్ధము ముగిసే వరకు ఇచ్చట మేము చికిత్సాలయము తెరచియున్నాము. డాక్టరు ఆచంట లక్ష్మీపతి, బి. ఏ., ఎం. బి. బి. యస్., భిషగ్రత్నగారు ఇచ్చట చికిత్స చేయుదురు. రోగులు నివశించుటకు చక్కని పరుపాయములు గలవు

శతమూలికాదిలేహ్యము. &

లోహభ్రకసింధూరము

సమస్తసుఖవ్యాధులకు రాజౌషధము. స్త్రీల బుతుకుళుగులు, కురుపులు, రోగులు మాన్పును. ఆంధ్రదేశమంతటా మా బ్రాంచీలు కలవు. శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును

శ్రీ భుజంగరాజ వైద్యశాల, తాళ్లపెవు, తూర్పుగోదావరి.

రైటు ఆనరబుల్ మార్క్విస్ ఆఫ్ జట్‌లాండ్ ఎక్సు సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ యిండియా, బెంగాలు గవర్నరుగా నున్న సమయము యిట్లు ప్రశంసించిరి —

"నేను 1920 సం॥ జులై 17-వ తేదీన శక్తి ఔషధాలయము సందర్శించితిని, వారు ఔషధాలను ఫ్యాక్టరీలో వారీగా తయారు చేయడం చూచి చాలా ఆశ్చర్యపోతిని. మధురబాబు, పురాతన శాస్త్రిపద్ధతుల ననుసరించి ప్రశస్తమయిన ఔషధాలను తయారు చేయించుచున్నారు"

మృతసంజీవని సుర

పిత్తానికి, అన్నిరకాల లివర్ వ్యాధులకు, నరాలబలహీనత మొదలైన వ్యాధులకు దివ్యమైన ఆయుర్వేద బలవర్ధకాసవము గొప్ప జబ్బుచేసి కొంచెం కొంచెంగా కోలుకుంటున్నవారికి శీఘ్రంగా పని చేస్తుంది. పింటు రు. 2-8-0, క్వార్టు రు. 4-8-0. అది నీళ్లకువలె తెల్లగా నుండును.

అధ్యక్షు మధుర బాబూస్

శక్తి ఔషధాలయ, ఢాక్కా.

ఇండియా, బర్మాలలో అంతటా బ్రాంచీలు కలవు.

ప్రొప్రయిటర్లు:—మధుర మోహన్, లాల్ మోహన్, ఫణీంద్ర మోహన్ ముఖోపాధ్యాయ, చక్రవర్తి.

ధరల కంట్రోలు లోపలి కథ

గత సంవత్సరర జూనులో నూలుగుడ్డల ఖరీదు విపరీతంగా పెరిగిపోయి వీదవారు కొత్త గుడ్డలు, కొనడం సాధ్యంకాని పరిస్థితులు ఏర్పడ్డవి. డబ్బుకలవారుకూడా చాలా ఇబ్బందిపడ్డారు. అయితే, భాగ్యవంతులు కానీయండి వీదవారు కానీయండి కొనేవారు అసహాయులైనారు.

నేడు ఇండియాలో చాలాచోట్ల గుడ్డల ఖరీదు పడిపోతున్నది. ఏ విధంగా ఇది జరుగుతున్నది? దీనికి సమాధానం ప్రభుత్వంవారూ మిల్లులవారూ ఒకరికొకరు అద్వితీయంగా తోడుపడడంలో ఉంది. కంట్రోలు ధరలను ప్రభుత్వం నిర్ణయించలేదు. దీనికి బదులుగా పరిశ్రమదారులను ఒక మార్గం చూపవలసిందని కోరినారు న్యూ ఢిల్లీలోని ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లైస్ శాఖవారు పరిశ్రమదారుల సలహాలను సంతోషంతో అనుసరించారు

ఈ చక్కని ఏర్పాటు, గుడ్డను కొనే మీ క్షేమంకోసం ఈ క్రింది రూపం పొందింది :—

గుడ్డను కొనేవారు అక్రమ ధరలు ఇవ్వడానికి - ఏ దుకాణదారైనా ఇంకా ఆ ధరలు చెలుతుంటే - విరాకరించడం తెలుసుకోడానికి కంట్రోలు గురించిన ఈ వివరాలు ప్రకటించబడినవి. ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లైస్ శాఖవారు, మిల్లుపరిశ్రమవారు కలిసి అనుసరించిన విధానాల మూలంగా గుడ్డల టోకు ధరలు నూటికి 40 వంతులు తగ్గినవి, దీని ప్రయోజనం చిల్లర దుకాణాల ధరలలోకూడా కనబడి తీరుతుంది.

ఉత్పత్తి ఖర్చులు కంట్రోలు చేయబడినవి

ముడిపత్తి ఖరీదు, మిల్లు సామానులు, రసాయన వస్తువులు, రంగులు, యంత్రసామగ్రి, యంత్రభాగాలు ఈనాడు ప్రభుత్వమువారిచే కంట్రోలు చేయబడినవి. దీనివల్ల ఉత్పత్తి ఖర్చులు పెరగడం తగ్గింది, ప్రతి బంటదారుకు న్యాయమయిన ధర లభించింది.

నిల్వచెయ్యకుండా ఉండడానికి పద్ధతులు

1943 జూన్ కాటన్ అండ్ యారన్ (కంట్రోలు) ఆర్డరుప్రకారం తమవద్ద నిల్వవున్న గుడ్డను ఒక కాల పరిమితిలో అమ్మివేయడానికి, ధరలు తగ్గించడానికి వర్తకులను, దుకాణదారులను కోరడమయినది.

స్టాండర్డ్ క్లాత్

దేశం తరఫున, ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లైస్ శాఖవారు మిల్లుల వద్దనుంచి సంవత్సరానికి 2000,000,000 గజాల చొప్పున నాణ్యమయిన గుడ్డను - చారలు, పూవులు, మక్కలు లేనిది - కొంటున్నారు.

రైల్వే ప్రయారిటీలు

లాభాలు గుండెకాయ అవకాశమిచ్చే "స్థానిక కొరత" ఏర్పడకుండా ఉండడానికి బట్టల సంచారం సుకరంగా జరిగేటట్లు చూడడానికి ప్రయారిటీ అసిస్టెన్స్ కమిటీ ఒకటి బని చేస్తున్నది

అధిక ఉత్పత్తి

మిల్లులు, చేతిమగ్గాలు ఎక్కువ గుడ్డను ఉత్పత్తి చేయుటకు మార్గాలు ప్రత్యేక సంఘాలవారు ఆలోచిస్తున్నారు. ఎక్కువ గుడ్డ - అంటే చౌక గుడ్డ, ఎగుమతులు ఎక్కువ చేయుట - ఇది ప్రభుత్వ యోచన, పరిశ్రమయోచన, ప్రభావాయం.

యథార్థం తెలుసుకొనండి
మీ హక్కులను
కోరండి

ఈ సందేశం ఇన్‌ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ శాఖవారిచే ప్రకటింపబడినది.

CPU. 506, TG

బిడ్డలకు శ్రేష్ఠమైన ఆహారాన్ని యిప్పటికీ చౌకధరకు మీరు కొనవచ్చును

Bunskine Glaxo

ఉష్ణదేశాలలోని బిడ్డలకు బన్‌స్కైన్ గ్లాక్సో కుంటి అవరము ఏ కీటోష్ణస్థితిలోనైనా బిడ్డలకు ఆరోగ్యంగా ఉంచుతుంది. పాలు, పంచదార ఏమి అక్కర్లేదు వేడినీళ్లతో ఒక్కటిగా కలిపి ఇవ్వడం చేయవచ్చు మీరిచ్చే గ్లాక్సోతో పెరుగును అన్ని పాపులలో నోరూరును

కుష్ఠు, బొల్లి వైగెరా

మామూలు చిట్కాలు, నూనెలు, లేపనాలు వ్యాధులకు గ్యారంటీ చికిత్స వ్యాధులకు ఉచితము జి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు. బి. రెడ్డి & కో. (పేటెంటు) మోహనపురం. ఏలూరు జిల్లా

'నమస్తే'

సమీక్ష

నిన్న సాయంకాలం వెల్లింగ్టనులో ఒకరిని ప్రత్యేక ప్రదర్శనంలో కర్దారు ప్రొడక్షన్సువారి కొత్త హిందీ చిత్రం 'నమస్తే' చూడగలిగాను. విడుదలైన ఇందులోని ఆధునిక నవీనాదర్శ సంఘటనలు నాయికానాయకుల చిత్రణ నవ్యభావాల కలవాటుపడ్డవారు భావ స్వాతంత్ర్యంలో పడి మర్యాదలు నిలిపికలతలు పెట్టుకొన్నా నివరకు ప్రణయజీవితాన్ని అల్లుకొంటారు పెండ్లికాకుండా ఏర్పాటవుతుంది కాని, విద్యార్థుల విద్యార్థి మధ్య ఉన్న ప్రేమ కొద్దీ పెండ్లిపిలవిగా పెండ్లికాస్తా ఆగిపోతుంది. తరువాత నాయికానాయకుల ఆంతరంగిక మిత్రులు ఏర్పాటు తంత్రించేసి, విద్యార్థుల వైరాలను మాయంచేసి, నుస్లీ ఆ పెండ్లి యథావిధిగా జరిపించి, విద్యార్థులను లక్ష్యంలో ముంచుతారు. కథ సుఖంగా పర్యవసాన మవుతుంది వారి వీరు, వీరికివారూ కలిపాడుగూడా 'నమస్తే'లు సమర్పించుకొంటారు. చిరుత్కార మాహాస్య మూ ఈ కథకు ఆయువుపట్టులు. సహజత్వం అంతగా పరిగణించినట్టులేరు అయినా ఒడిదుడుకులు లేకుండా సాఫీగా నడిచింది. ప్రతిమా చారుగుప్తా, వాస్తీలు ప్రధానపాత్రలు చక్కగా నిర్వహించినారు జగదీశ్, వ్యాంపల్లి మెప్పులైనవారు వారికి పరి ఉద్దేశ్యగా తోడ్పడ్డారు ఉత్తరార్థంలోని కొన్నిపాటలు హాయిగావున్నాయి. ఈ చిత్రాన్ని వైర్టెట్ చేసిన పాటి. సున్నీలక్ష్మి విజయవంతి మయిందనే చెప్పవచ్చు.

కాళీపట్నం 'రామ్మి' కేసు

ఏలూరు సెషన్సుజడ్జి తీర్పు

ఏలూరు, జనవరి 20 — కాకినాడ "రామ్మి కేసు" విచారణ సెషన్సు కోర్టులో ఈ నెల 10 వ తేదీన ప్రారంభమైంది. ప్రభుత్వపు నేపు తీర్పు నిచ్చి వారి ముద్దాయిలందరూ నిర్దోషులే యని తీర్పు చెప్పినా గాని జడ్జిగారు 26 గురు ముద్దాయిల విషయంలో మాత్రం జూరీ నిర్ణయంతో ఏకీభవించక, హైకోర్టుకు రిఫరెన్సు పెట్టినారు మిగతా 27 గురు ముద్దాయిల విషయంలోనూ, జూరీతో ఏకీభవించనూ అందయినుగురికి ఏడేసి సంవత్సరములు. మిగతావారికి రెండేసి సంవత్సరములు శిక్ష విధించిరి

బందరులో కట్టెలధరలు

కలెక్టరు నిర్ణయానికి ప్రతికూల్యం

బందరు, జనవరి 21 — బందరులో వంటచెరుకు దురవస్థనుగూర్చి మా విలేఖరి జిల్లా కలెక్టరును సంప్రదింపగా 9 వ తేదీన మేము ప్రకటించిన ధరలు ఏమాత్రము సూర్చ వీలులేదనిరి. పచ్చికర్ర టన్ను 1 కి రూ 15 కంటె హెచ్చించవలెనో సరుకు కర్రతోటలవారు కలెక్టరు గారివద్దకు రాయబారము పెట్టి తెలిసిన కోర్కెను కలెక్టరుగారు నిరాకరించి కలెక్టరు వుత్తర్వులను వెంటనే పాటించకపోతే అట్టివారిపై క్రిమినల్ ప్రాసిక్యూషను జరుపబడునని గూడా హెచ్చరించారు కట్టెల దుకాణదార్లుగూడా కలెక్టరు నిర్ణయించిన ధరల ప్రకారం అమ్మకలేనని హెచ్చరించబడెను

కలెక్టరు ప్రకటించినధరలు

తోట యజమాన్లు పచ్చికర్రను టన్ను 1 కి రూ 15 చొ॥న దుకాణాల్లో వస్తు పెట్టాలి. ఎండుకర్రల టోకుధర టన్ను 1 కి రూ 21-8-0, ఎండురుంగులు మణుగు 1 కి (25 వ్రాసు) 0-4-6, ధర, కొట్టివర్రి దుకాణాల్లో మణుగు 1 కి 0-4-9 చొ॥న అమ్మాలని కలెక్టరు వుత్తర్వు తెలుపుచున్నది. ఇంతవరకు తోటదార్లు ధరకు పట్లయి కెయ్యలేదు పరిస్థితులు ఘోరంగానే వున్నాయి.

గుంటూరు జూట్‌మిల్లు కార్మికుల తగాదా

గుంటూరు, జనవరి 19

గుంటూరు జూట్‌మిల్లు కూలీల తగాదాను విచారించడానికి కలెక్టర్ భాస్కరరావు నాయుడుగారు. గుంటూరు డిప్యూటీ కలెక్టర్‌గారిని నియమించినట్లు తెలియుచున్నది.

ఏలూరు జూటుమిల్లు కార్మికుల తొలగింపు

ఏలూరు, జనవరి 19

ఇచటి కృష్ణా జూట్‌మిల్లులో పనిచేస్తూవున్న కార్మికులలో 17 మందిని యజమానులు నేడు పని నుంచి తొలగించినారు ఇందు 14 మంది మిల్లు ప్రారంభమైంది మొదలు అచట పనిచేస్తూవున్నారు (ఒ.బి)

పెరోల్‌పై తణుకుడిటెన్యూ విడుదల

మద్రాస్, జనవరి 21 — తంజావూరు జెయిల్లో డిటెన్యూగ ఉంటున్న శ్రీ మాగంటి చక్రపాణిగారిని, వారి తల్లి జబ్బుగా నున్నందున ఒకనెల పెరోలుపై విడుదలచేసినారు. నిన్న రాత్రి మెయిలులో తణుకు వెళ్లినారు.

వింతచోరీ

కావలి, జనవరి 19

ఇనాటికి నాలుగుమైళ్ల దూరములోనున్న జమ్ములపాలెం గ్రామంలో యీ నెల 12 వ తేదీ రాత్రి 9 గంటలకు వింతదొంగలపై చోరీ జరిగింది సుమారు 3000 రూపాయల విలువగల సరుకు పోయినదని తెలియుచున్నది.

ఇరవైమంది సైనిక దుస్తులను ధరించి ఆసామి పిచ్చిమ్మగారిగృహమునకు పోయి బెదిరించి, ఇనుపపెట్టెతాళం చెవులు తీసుకొని, అందుగల పిచ్చమ్మ సుమారు నగలన్నింటిని తీసుకొని వెళ్ళినారు. పోలీసులు విచారణ జరుపుచున్నారు

పుతుంబాకి శ్రీరాములుగారి పెరోలు సమాప్తి

తెనాలి, జనవరి 20 — శ్రీ పుతుంబాక శ్రీరాములుగారి కిచ్చిన నాలుగు వారాలు పెరోలుగడువు పూర్తి యగుటచే శ్రీరాములుగారు నిన్న రాత్రి మెయిలులో తంజావూరుజైలుకు వెళ్లిరి

శ్రీ కన్నెగంటి సూర్యనారాయణ మూర్తిగార్కి మరి ఒకనెల పెరోలు

శ్రీ కన్నెగంటి సూర్యనారాయణ మూర్తిగారి పెరోలుగడువు మరొక నెల పొడిగించబడినది.

ఆంధ్రమహాసభ కార్యస్థాయి సభలు

గుంటూరుకు ఆహ్వానం

బెజవాడ, జనవరి 20 — శ్రీ విజయనగరం మహారాజు కుమారుగారిట్టు వ్రాస్తున్నారు — ఆంధ్రమహాసభ కార్యవర్గం, స్థాయిసంఘ సభలను యీమారు గుంటూరులో జరుపుమని నాకు శ్రీ పున్నయ్యగారు, యితరమిత్రులు ఆహ్వానం అందజేశారు ఆ ఆహ్వానమును సంతోషంతో అంగీకరించి సైన్యధళను మార్చి ఆఖరులో గాని, లేదా ఏప్రిలు మొదటివారంలో గాని జరుపబోవునని ఆశిస్తున్నాను మదరాసు గవర్నరు గారికి విన్నవించిన విజ్ఞప్తి పర్యవసానం యీలోగా తెలిసిరావలెనని నేను యత్నిస్తున్నాను.

ఈ వారపు చిత్రాలు

జెమినీ—"నమస్తే"
సాగర్—"నమ్మ"
స్టార్—"కాశీనాథ్"
సెలెక్టు—"బెట్టీ"
ప్రభాత్—"దివాన్ బహదూర్"
క్రౌన్—"అరుంధతి"
పారగన్—"శివకవి"
క్రౌన్, సన్—"హరిశ్చంద్ర"
సరస్వతి—"నా పెళ్లాం"
కినిమా సెంట్రల్—"సూర్యపుత్రి"
గెయిటీ—"హరిశ్చంద్ర"
రాక్సీ—The Amazing Mrs Holliday
న్యూ గ్లోబ్—Salute for Three
న్యూ ఎల్‌ఫిన్‌స్టన్—Bombardier.
మినర్వా—Meet John Doe
కాసినో—Stormy Weather

సి. ఆర్. ప్రకటన

1-వ పేజీ తరువాయి

అమలులోకి వచ్చిన తరువాత అవసరమైనచో యూనియను పెలుపల, దగ్గరగా, సైనికుల నుంచటకు యేర్పాటులు జరుగునని సర్ స్టాఫర్డు క్రిప్సు చెప్పినట్లు తెలియుచున్నది

సంస్థానముల రక్షణకు సంబంధించిన సమస్య యూనియనుకును యూనియనులో చేరు సంస్థానములకును జరుగు నిష్పక్షమగు ఒడంబడికలో పై యుండునని యు, ఒడంబడిక ద్వారా యీబాధ్యతను బ్రిటిషు క్రౌనునుండి భారత యూనియనుకు మార్చబోవునని యు ఒడంబడికకు భిన్నముగా సంస్థానముల అంగీకారము లేనిది సంస్థానముల క్షేమమునకు భంగము కలిగించు యెట్టి పనిచేయవలదు లేదనియు సర్ స్టాఫర్డు క్రిప్సుగారు చెప్పిరి తయారైన రాజ్యాంగ విధానమున చూచిన తరువాత యూనియనులో చేరవలెనా లేదా యను విషయము సంస్థానముల నిర్ణయమునకు వదలివేయబడునని గూడ ఆయన చెప్పెను. సంస్థానములవారికి ఆయన సంపూర్ణముగా అభయమొసంగెను ఒక సంస్థానము భారతి యూనియనులో చేరినను, చేరకపోయినను ఒడంబడికలను మార్చు సమయమున బ్రిటిషు ఇండియాకు, సంస్థానములకు రెంటికి సంబంధించిన విషయములు విచారింపబడుననియు, రాజ్యాంగవిధాన మెట్టిదిగా నుండునో తెలియనిది అప్పటి స్థితిగతులను సరిగా ఊహించుట శక్యముకాదనియు ఆయన చెప్పెను

సంస్థానాధీశులకు క్రిప్సు జవాబు

నూతన భారత, యూనియను రిపబ్లికను ప్రభుత్వ మేర్పరిచిన భారతసంస్థానముల గతి యేమగునని సంస్థానాధీశ్వరు లడిగిరి అందుకు క్రిప్సుగారిట్లు చెప్పిరి.

"యూనియనులో చేరిన సంస్థానములు తరువాత దానినుండి తొలగిపోవు హక్కు గంగ మేము సంకల్పించుటలేదు ఐనప్పటికి, ఇట్లు తొలగిపోవు హక్కును నూతన రాజ్యాంగ నిర్మాతలు నూతన రాజ్యాంగ విధానములో పొందుపరుచునట్లు ప్రోత్సహింపవచ్చును. ఈ హక్కు యిరుపక్షములవారు అంగీకరించు షరతులకు లోబడియుండవలెను. నూతన భారత యూనియనువారు రిపబ్లికను ప్రభుత్వము నేర్పరుపనిశ్చయించుచో, వారట్టి ప్రభుత్వ మేర్పరచిరను కారణమున యూనియనులో చేరిన సంస్థానములు తొలగిపోవ వీలులేదు తొలగిపోవుటకు నిర్ధారణ రెఫరెండం రాజ్యాంగవిధానములో నుండవలెను రాయబారముల మూలకముగా నయాన ఒప్పించి బ్రయత్నించియు, ఆర్థిక సంబంధమగు ఒత్తిడి కలుగజేసియు, అవసర మనుచో తుదకు బలప్రయోగము గావించియు క్రౌను సంస్థానముల హక్కులను సంపూర్ణముగా రక్షింపవలయు నని క్రిప్సుగారు అభయమొసంగిరి.

ఈ సంగతు లన్నియు ఆ సమయమున ఢిల్లీలో నందరికి తెలిసినయే యుండెను అసలే క్లిష్టమైన సమస్యను మరింత క్లిష్టము చేయు ప్రకటనను సర్ హెన్రీ క్రెయికు గారు గావించుట యెంతమాత్రం న్యాయముకాదు

మదరాసు ధరలు

వేరుసెనగ

మదరాసు, జనవరి 21 —

(531 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్ పప్పు	78-8-0	
,, ఆఫీసురకం	70-0-0	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌను గలది 1-కి చెక్కురకం	163-0-0	
ఎక్సుపెల్లర్ సేల్సుటాక్సుతో సహా రూ	166-0-0	167-0-0
టెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి		18-10-9
కొబ్బరి కాయలు (సిలోను రకం) ,,	1100 కి రు	130-0-0 150-0-0
కెండోరకం కొరడాచేరి	95-0-0	105-0-0
ఆముదము (మిల్ డిలెవరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కొండి 500 పౌను గలది 1-వ రకం		212-0-0

చక్కెర

కాన్పూరు	45-15-3	47-1-0

బంగారు, వెండి

సవరను 1-కి (టోకు ధర)	49-4-0	
సవరను 1-కి (చిల్లర ధర)	49-5-0	
పెట్లా బంగారు తులం	71-6-0	
గోల్డు మూసా తు 1-కి	70-11-0	
సీమవెండి తులము 100-కి (రెడి)	118-12-0	
తులం వెండి 1-కి	1-3-6	

స్వదేశీ మిల్లునూలు

జపాను పట్టుపలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు	అ.	పై
64/2 నిప్పాన్ చిలవరకం	37-12-0		
మధురమిల్లు నూలు 20" సెం. (10 పౌనులకట్ట) బూడిదెరంగు	16-6-0		
40 సెం (5పౌ॥కట్ట)బూడిదెరంగు	12-3-0		
60 సెం(5 పౌనులు) బూడిదెరంగు	21-12-0		
80 సెం (5 పౌనులు)	31-10-0		

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

20 కంబోడియా (10 పౌ॥ కట్ట)	16-2-0	
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	15-14-0	
40 సెం కామధేను (10 పౌ॥)	23-13-0	
40 సెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు	
60 సెం పయనీరు (5 పౌను)	23-0-0	
60 సెం యస్: కొతారి(1 వ రకం)	22-0-0	
80 సెం పయనీరు (5 పౌనులు)	32-14-0	
80 సెం	31-12-0	
100 సెం పయనీరు	41-0-0	
,, ఇతర రకాలు	స్టాకులేదు	
28 సెం (10 పౌ)	,,	
30 సెం ,,	19-10-0	
20 సెం ,,	20-7-0	

బొంబాయి వర్తక ధరలు

బొంబాయి, జనవరి 21 —

జనవరి రూ	474-0-0	మార్చి 468-12-0
మే	468-0-0	జూలై 472-8-0

వెండి, బంగారు ధరలు

బులియను రూ	118-4-0,	116-0-0
బంగారు	70-14-0,	70-3-0
సవరను		49-1-0

శ్రీరంగాచారికి తంజావూరు జెయిలుకు మార్పు

బెజవాడ, జనవరి 21 — శ్రీ ఎన్. జి. రంగాచారిని అమరావతి జెయిలునుంచి తంజావూరుజెయిలుకు మారుస్తున్నారు వారిని ఇవాళ వుదయం ఎక్సుప్రెస్‌లో ఇక్కడ నుండి తీసుకువచ్చారు మద్రాసుమీదుగా తంజావూరు తీసుకువెడుతున్నారు రంగాచారి కొంచెం చిక్కినట్లు కనిపిస్తూన్నా వుత్సాహంగానే వున్నారు

హైస్కూలు కమిటీపై మాజీ హెడ్మాస్టరు దావా

గుంటూరు, జనవరి 20 — గుంటూరు హిందూకాలేజీ హైస్కూలు మాజీ హెడ్మాస్టర్ గాలి నారాయణరావుగారు, తమ పర్మనెంటు వుద్యోగినరీ తనను ఉద్యోగం నుంచి తొలగించడానికి హైస్కూలుకమిటీవారికి అధికారం లేదనీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మున్సుఫుకోర్టులో దావా వేసినారు కమిటీవారు ఆన్సర్ పెట్టారు.

కృష్ణాజిల్లా ఆంధ్రమహాసభ కార్యవర్గం

బెజవాడ, జనవరి 21

కృష్ణాజిల్లా ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశం శ్రీ వుయ్యూరు కుమారరాజా గారి అధ్యక్షతను 23 తేదీ ఆదివారం సాయంత్రం నూజివీడు రాజావారి హైస్కూలులో జరుగనుంది

అనకాపల్లిలో అల్పాహారవిందు

జనవరి 14 శ్రీ చెముదు జమీందారిణీ వారు తమ ద్వితీయ పుత్రిక శ్రీమతులేవి గారి జన్మదినోత్సవ సందర్భమున 13 తేదీ సాయంకాలము అల్పాహారవిందు గావించిరి. ఉద్యోగులు, వర్తకులు, పురప్రముఖులనేక మంది పాల్గొనిరి. శ్రీమాన్ యిమిటేషన్ ఆచార్యులవారి హాస్య ప్రదర్శనము, శ్రీ యం టి రావుగారి హరికథా కాలక్షేపముతో కార్యక్రమం ముగిసింది

THE KOHINOOR MILLS Co Ltd BOMBAY.
KILLICK NIXON & Co AGENTS

కోహినూరు వజ్రానికి సాటిలేనట్లుగానే కోహినూరు గాలిపటం, ఫిషింగు ట్వయినులు, కుట్టు దారములు గూడ శ్రేష్ఠతలో సాటిలేనివని మీరు గ్రహించగల్గుదురు.

kohinoor

వివరములకు
నహాల్‌చంద్ లాలూచంద్,
బారియా బిల్డింగు, పైధోని, బొంబాయి
సాదర్ బజారు, ఢిల్లీ.

రోమ్ములకు క్రుంగదీయు

నైత్యమును పోగొట్టుకొనుడు

రోమ్ము పరిశుభ్రతలు మీ రోమ్ము క్రింగ దీయుచున్నవా మీరు ఎప్పుడు ఎలాటివారి విచారించు పలు రకములుగ్గ స్త్రీమంతిరాయిలో గ్రామీణులకు ఆమ్రాణ గుళికలు, పెప్సును సేవించండి.

పెప్సు మీ లోపలి, కరిగి రోమదసారములను పుట్టించుచు మీరు స్వాధీనపిల్చుకొని చర్మము అని మీ ఉపయోగిత్రములలో పోచ్చుకొనుచోటలు ఈ విధంగా పెప్సు మీ రోమ నాళగ్రంథులు పరిశుభ్రము, దాసుకు, పద్దన, పట్టుకు లోపలి పరిశుభ్రపరుచుకొనుట్టి స్వాధీనపరచుగా పిల్చుకొనునట్లు చేయును పెప్సు రోమనుగ్రంథి పర్చి, ఉపకితత్తులను బలపర్చును

PEPS

విషనివారక ఆమ్రాణ గుళికలు

మూడు నక్షత్రాల

శుద్ధమైనవనస్పతి నెయ్యిలో ఆరోగ్యానికవసరమైన ఎ బి సి. డి. విటమినులు కలవు. రుచిగానుండును క్రొవ్వులేదు విజ్ఞులు మరియులకు వ్రాసికొనుడు —

(T BROS.) Agency Depot,
Box No. 5515 BOMBAY.

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత బాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 సోరలు కన్న ఎక్కువ కేరుంగ మా "ప్రెగ్నాల్" వాడవలెను 8వ రాత్రినుండి నియమ అర్థ్రాపరు ఆమె గర్భవతియగును ఈ మందు పిల్లలుండు స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది

"ప్రెగ్నాల్" సీసా 7 పౌనాదులుండును. ధర 3/8/- పోస్టేజి రు 0-9-0 వెచ్చ.

ఆర్డరుతో పాటు ఎ ఆర్థ్రాపరు పంపుకోండి —

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా, [illegible] నా 34, ఢిల్లీ 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA, C D I. Post Box 34, DELHI

కాశ్మీర్ దగ్గుల అమోఘనివారిణి

"లివరైట్" పిల్లల కడుపులో బల్లవ్యాధికి

యావన్మందికి నమస్తే!

21—1—44 నుండి విడుదల

వెల్లింగ్టనులో

నమస్తే (హిందీ)

(కర్దార్సు ప్రొడక్షన్)

మీ మనోవీధులందు చిరస్థాయిగా జ్ఞాపకముంచుకొని, తిరిగి తిరిగి చూడవలెనని కోరుచిత్రరాజము.

రోజుకు 2 ఆటలు
సాయం॥ 6-30, రా॥ 9-30
ప్రత్యేక మ్యాటినీలు
శుక్ర, శని, ఆదివారాలు
మ॥ 3-15 గం॥లకు

నమస్తే
వలన 1944 చిరస్మరణీయముగా నుండును.

కాంప్లిమెంటరీలు కన్సెషనులు పూర్తిగా రద్దు చేయబడినవి

మద్రాసు వెల్లింగ్టన్ థియేటరులో

విడుదలకు ఎదురుచూడండి!

TNT PRODUCTION

పండితులచేత - పామరులచేత - రసవత్తరమైన చిత్రమని పేరందికొంటూ తెలుగుగడ్డమీద విజయయాత్ర చేస్తున్న ఉజ్జ్వలచిత్రం.

తమిళనాడు టాకీస్ వారి

చెంచులక్ష్మి

దర్శకత్వం - ఎస్. సౌందరరాజన్

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.